www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 344 ISSUE : 344 | సోమవారం, 11 మే, 2026 MONDAY, MAY 11, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## యథావిధిగా ఇంటర్ అడ్మిషన్లు

- ఈ ఏడాది వరకు కొనసాగించాలని సీఎం రేవంత్ ఆదేశం
- పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనానికి సాంకేతిక
- సమస్యలు.. క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం
- విద్యాసంవత్సరం ప్రారంభానికి తక్కువగా ఉన్న సమయం
- విద్యార్థుల ప్రయోజనాల రీత్యా విలీనం వాయిదా
- సంప్రదింపులు.. అసెంబ్లీలో చర్చ తర్వాతే నిర్ణయం
- అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష




# తెలంగాణలోనూ వచ్చేది బీజేపీ సర్కారే

- కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయాలతో ప్రజల్లో అసహనం పెరిగింది
- బెంగాల్ ఉత్సాహం ఇక్కడా కనిపిస్తోంది..
- ఇక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..
- కాంగ్రెస్ మిగిలింది 3 రాష్ట్రాల్లోనే..
- అబద్ధపు హామీలతో అధికారంలోకి
- కాంగ్రెస్ కాదది ఎంఎంసీ.. అంటే ముస్లింలీగ్ మావోవాది కాంగ్రెస్
- ప్రపంచ వ్యాప్తంగా ఇంధన విపత్తు నెలకొంది
- పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించండి.. మెట్రోలో వెళ్లండి
- ఇంటి నుంచి పని, ఆన్‌లైన్, వర్చువల్ భేటీలకు ప్రాధాన్యమివ్వాలి
- వంట నూనె తగ్గిస్తే దేశ సేవ.. దేహ సేవ.. విదేశాల్లో పెళ్లి, పర్యటనలొద్దు
- ఇతర దేశాల ఉత్పత్తులొద్దు.. విదేశీ మారక ద్రవ్యం ఆదా చేయడమూ దేశభక్తే
- పరేడ్ గ్రౌండ్ సభలో ప్రధాని మోదీ..
- యుద్ధం నేపథ్యంలో ప్రజలకు సూచనలు
- సింధు ఆస్పత్రిని ప్రారంభించిన మోదీ..
- హెటిరో పార్థసారథిరెడ్డికి అభినందన

## పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించండి

## ఏడాది వరకూ బంగారం కొనొద్దు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే10:

యుద్ధాలతో ప్రపంచవ్యాప్తంగా ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయని.. భారత్‌పై నా తీవ్ర ప్రభావం పడుతోందని.. ఈ తరుణంలో దేశం కోసం మనందరం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపు నిచ్చారు! పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని.. మెట్రో రైలు సౌకర్యం ఉన్న నగరాల్లో ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని.. కారులో వెళ్లాల్సి వస్తే కార్ పూల్ చేసి ఇతరులనూ తీసుకెళ్లాలని సూచించారు. ఏడాదిపాటు ఎవరూ బంగారం కొనొద్దని.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయాలని హితవు పలికారు. వస్తు రవాణా మిగతా 2లో..

# సహకరించండి

- మూసీ పునరుజ్జీవం, మెట్రో, రేడియల్ రోడ్లు, హైదరాబాద్-బందరు రోడ్డుకు అనుమతివ్వండి
- ఇందుకోసం రెండు గంటలు కేటాయించి సమీక్షించండి
- తెలంగాణ ప్రాజెక్టులను ఆమోదించేందుకు పీఎంవోలో ప్రత్యేక సింగిల్ విండో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయండి
- 2047నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- ఇది కేంద్ర కార్యక్రమం కాదు.. అభివృద్ధి ఉత్సవం
- ప్రధాని మోదీ పాల్గొన్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి







హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే10:

''గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మీరు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సహకారంతో గుజరాత్ మోడల్‌ను అభివృద్ధి చేశారు. ఇప్పుడు మీ సహకారంతో రాబోయే పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు. మన్మోహన్‌సింగ్ తరహాలో, ఆయన స్ఫూర్తితో మీరూ నాకు పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నా'' అని ప్రధాని మోదీని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన మూసీ పునరుజ్జీవనం, మెట్రో రైలు, రేడియల్ రోడ్లు, హైదరాబాద్-బందరు 12 లేన్ల రోడ్డుకు అనుమతులు ఇవ్వాలని, ఇందుకోసం రెండు గంటల సమయం కేటాయించి సమీక్షించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల ఆమోదం, అత్యవసర మిగతా 2లో..



## పార్టీకి తలవంపులు తీసుకురాను

- రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కుట్ర చేస్తున్నారు
- భయపడేందుకు ఫాంహౌస్‌లో ఎలుకను కాదు: బండి సంజయ్

2లో..

## బాబు ఇంట మోదీ

- లోకేశ్‌తో కలిసి రాజకీయ చర్చలు..
- తెలంగాణ, ఏపీ రాజకీయాలపై 1:10 గంటలు మంతనాలు
- ప్రధానికి స్వాగతం పలికిన నారా కుటుంబం
- దేవాంశ్‌ను భుజాలపై చేయి వేసి మాట్లాడిన మోదీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 10:

ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ, ఏపీ రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాద్ వచ్చిన ప్రధాని.. సాయంత్రం 5.15 గంటలకు జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లారు. దాదాపు గంటా పది నిమిషాలకు పైగా అక్కడే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఉభయులూ చర్చించారు. ఏపీలో ఎన్డీఏ భాగస్వాముల మధ్య ఉన్న సాన్నిహిత్యం.. తెలంగాణలో కూడా ఎలా ప్రతిబింబింపజేయాలో మాట్లాడుకున్నారు. 'పొత్తుల అంశం వరకు వెళ్లకున్నా.. తెలంగాణలో పెద్ద సంఖ్యలో ఉన్న టీడీపీ అభిమానులను ఏ విధంగా బీజేపీ వైపు మళ్లించాలి.. మిగతా 2లో..






# జోసెఫ్ విజయ్ అను నేను..

- తమిళనాడు సీఎంగా 'ఇళయదళపతి'
- విజయ్‌తో పదవీప్రమాణం చేయించిన గవర్నర్ రాజేంద్ర అర్లేకర్
- బుస్సీ ఆనంద్, ఆదవ్ అర్జున, సెంగోట్టయ్యన్, కీర్తన
- సహా 9 మంది మంత్రులతో కూడా..
- హాజరైన రాహుల్ గాంధీ.. రాష్ట్ర కాంగ్రెస్, లెఫ్ట్, బీజేపీ నేతలు సైతం
- చెన్నై నెహ్రూ స్టేడియానికి భారీగా వచ్చిన అభిమానులు, కార్యకర్తలు
- వేదికపైనే ఉచిత విద్యుత్తు ఫైలుపై తొలిసంతకం
- మహిళల టాస్క్‌ఫోర్స్, యాంటీ-నార్కోటిక్ ఫోర్స్ ఏర్పాటుపైనా..
- సచివాలయంలో బాధ్యతలు, ఉన్నతాధికారుల అభినందనలు

చెన్నై, మే 10: తమిళనాట ఆరు దశాబ్దాల ద్రవిడ పార్టీల పాలనకు తెరపడింది. రాష్ట్రంలో 59 ఏళ్ల తర్వాత తొలిసారి ద్రవిడ పార్టీయేతర ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు.. 'ఇళయదళపతి' జోసెఫ్ విజయ్ ఆదివారం ఉదయం చెన్నై నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేశారు. వేల మంది సినీ అభిమానులు, పార్టీ శ్రేణులు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తల హర్షధ్వానాల నడుమ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఆయనతో పదవీప్రమాణం చేయించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా హాజరయ్యారు. వేదికపై విజయ్‌కి కుడివైపు ఆయన, గవర్నర్ ఎడమవైపు ఆశీనులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయికుమార్ ప్రమాణ




స్వీకారోత్సవానికి అనుమతి ఇవ్వాలని కోరగా.. గవర్నర్ అంగీకారం తెలిపారు. ఆ తర్వాత గవర్నర్, విజయ్ మైకుల ముందు నిలిచారు. విజయ్.. 'జోసెఫ్ విజయ్ ఎనుమ్ నాన్ (జోసెఫ్ విజయ్ అనే నేను) అని అనగానే స్టేడియం కరతాళ ధ్వనులు, ఈలలతో ప్రతిధ్వనించింది. ప్రమాణస్వీకారం మొదటి భాగాన్ని ఆయన కంఠస్థం మిగతా 2లో..

# నాతో కలవండి!

- మన్మోహన్ గుజరాత్‌కు ఇచ్చినట్టు తెలంగాణకు నిధులిచ్చేందుకు సిద్ధం
- అలాగైతే ఇప్పుడొచ్చే నిధుల్లో సగమే వస్తాయి.. రేవంత్ వింటున్నారా!
- ఉమ్మడి ఏపీలో రైల్వేలకు వెయ్యి కోట్లలోపే.. ఇప్పుడిక్కడే 5500 కోట్లు
- రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి: ప్రధాని మోదీ
- హెచ్ఐసీసీ వేదికగా రూ.9400 కోట్ల పనులకు వర్చువల్‌గా
- శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 10:

''సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడ రాజకీయాలు మాట్లాడనని అన్నారు. నేను కూడా మాట్లాడను. కానీ, రేవంత్‌రెడ్డికి చెబుతున్నా. గతంలో కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌కు ఎన్ని నిధులు ఇచ్చిందో.. అన్ని నిధులు మీకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ, అలా చేస్తే.. ప్రస్తుతం మీకు అందుతున్నది కాస్తా సగం అయిపోతుంది. మీరు ఎక్కడికి చేరుకోవాలని అనుకుంటున్నారో.. అక్కడికి చేరుకోలేరు. అందుకే నాతోనే కలవండి (మేరే సేహీ జుడో)'' అంటూ ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రధాని నవ్వుతూ చేసిన ఈ వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి కూడా ముసిముసిగా నవ్వుకున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో రూ.9,400 కోట్లతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వాటిని దేశానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ... ప్రజాస్వామ్యంలో



వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం సహజమన్నారు. అయితే దేశాభివృద్ధికి రాష్ట్రాల అభివృద్ధి చాలా ముఖ్యమని, రాష్ట్రాలు అభివృద్ధి చెందకుండా దేశం అభివృద్ధి చెందదని అన్నారు. అందుకే రెండింటినీ సమన్వయపరుస్తూ ముందుకు సాగుతామని, దాంతోనే 2047 వికసిత భారత్ కల నెరవేరుతుందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో సైబరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని, అనేక పెద్ద ప్రాజెక్టులు ఇక్కడ పురుడు మిగతా 2లో..

## అబద్ధాలతో కాంగ్రెస్ మోసం

రాష్ట్రంలో రాబోయేది బీజేపీనే: కిషన్‌రెడ్డి

2లో..



సంపుటి: 1 సంచిక: 344 వార్త వేదిక సూర్య || సోమవారం, 11 మే, 2026 ||

# జోసెఫ్ విజయ్ అను నేను..

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుని వచ్చారు. హావభావాలతో చేతులు పైకెత్తి, పిడికిలి బిగించి బిగ్గరగా చదివారు. రెండోభాగాన్ని చదివేందుకు సిద్ధమవుతుండగా.. ప్రతిని చూసి మిగతా సగభాగం ప్రమాణం చేయాలని గవర్నర్ సూచించారు. ఆ ప్రకారమే విజయ్ ప్రతిని చేతపట్టుకుని ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు. ఆ తర్వాత వరుసగా మరో 9 మంది.. బుస్సీ ఎస్.ఆనంద్, ఆదవ్ అర్జునా, కేఏ సెంగోట్టయ్యన్, ఎస్.కీర్తన, కేజీ అరుణ్‌రాజ్, పి.వెంకటరమణన్, సీఆర్ నిర్మల్‌కుమార్, రాజ్‌మోహన్, టీకే ప్రభుతో గవర్నర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. ఈ వేడుకలో టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై, సీపీఎం నేత షణ్ముగం, సీపీఐ నేత వీరపాండ్యన్, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, ఆ పార్టీ మహిళా నాయకురాలు తమిళిసై సౌందరరాజన్, వీసీకే, ఐఎంయూఎల్ నేతలు కూడా పాల్గొన్నారు. మాజీ సీఎంలు స్టాలిన్, పళనిస్వామి రాలేదు. అలాగే విజయ్ భార్య సంగీత, ఆయన కుమారుడు, కుమార్తె కూడా హాజరుకాలేదు.

### మూడు ఫైళ్లపై తొలి సంతకాలు..

పదవీప్రమాణం చేసిన నెహ్రూ స్టేడియం వేదికపైనే సీఎం విజయ్ కీలకమైన మూడు ఫైళ్లపై సంతకాలు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ పథకంపై తొలి సంతకం.. మహిళల భద్రతకు కల్పించే దిశగా 'సింగపెణ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు ఫైలుపై రెండో సంతకం.. మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా మాదక ద్రవ్యాల నిరోధక దళం(యాంటీ-నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్) ఏర్పాటుకు సంబంధించిన ఫైల్‌పై మూడో సంతకం చేశారు. స్టేడియంలో ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత విజయ్ సచివాలయానికి చేరుకున్నారు. అక్కడ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత సీఎం చాంబర్లోకి వెళ్లి ముఖ్యమంత్రి కుర్చీలో ఆశీనులై బాధ్యతలు స్వీకరించారు. కొన్ని ఫైళ్లపై సంతకాలు చేశారు. కాగా.. విజయ్‌కు ప్రత్యేక కార్యదర్శులుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు సెంథిల్‌కుమార్, లక్ష్మీప్రియ నియమితులయ్యారు.

# బాబు ఇంట మోదీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-వామే 10:

త్వరలో హైదరాబాద్ పరిధిలో రాబోయే మూడు కార్పొరేషన్ల ఎన్నికలు.. ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి' అన్నదానిపై చర్చ జరిగి ఉంటుందని బీజేపీ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలూ ఇద్దరి మధ్య చర్చకొచ్చాయి. ఇరాన్ యుద్ధ పరిణామాలపైనా మాట్లాడుకున్నారు. అంతకుముందు.. తమ నివాసానికి వచ్చిన ప్రధానికి సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఇంట్లోకి వెళ్లగానే పూజామందిరంలోని సీతారాములకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లను మోదీ ఆప్యాయంగా పలుకరించారు. దేవాంశ్ భుజాలపై చేయి వేసి, మాట్లాడుతూ ముందుకు కదిలారు. తెలుగు వంటకాలతో నారా కుటుంబం ఇచ్చిన తేనీటి విందును స్వీకరించారు. అనంతరం వెంకటగిరి చేనేత కళాకారులు జామ్దానీ నేతతో తయారుచేసిన శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. తర్వాత చంద్రబాబు, మోదీ ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. మోదీ, చంద్రబాబు రాజకీయాల్లో ఇద్దరూ ఉద్దండులే. నిత్యం అభివృద్ధి-సంక్షేమం, దేశం, రాష్ట్రం గురించే నిత్యం వీరి ఆలోచనలు సాగుతుంటాయి. ఈ క్రమంలో ఇద్దరూ గంభీరంగా ఉంటుంటారు. అలాంటి వీరిద్దరి మధ్య చాలా సరదాగా సంభాషణ జరిగింది. సమావేశం ఆసాంతం నవ్వులు విరబూశాయి. లోకేశ్ యువగళం కాఫీ టేబుల్ బుక్‌ను మోదీ ఆవిష్కరించినప్పటి ఫొటోను వాల్ ఫ్రేమ్‌గా చేయించి ఇంట్లో పెట్టారు. ఆ ఫొటోను చూసిన మోదీ.. అప్పటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు. నివాసంలోని పూజా మందిరంలో ఉన్న సీతారాముల విగ్రహాలు దశాబ్దాల నాటివని, ఆ పంచలోహ విగ్రహాలను ఎన్టీఆర్ తమకు ఇచ్చారని చంద్రబాబు వివరించారు.

# యథావిధిగా ఇంటర్ అడ్మిషన్లు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 10:

ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ఈ విద్యా సంవత్సరం (2026-27) యథావిధిగా కొనసాగనున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండటం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉన్నందున విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి సీబీఎస్ఈ మాదిరిగా పాఠశాలల్లోనే 11వ, 12వ తరగతులు నిర్వహించాలని, ఫలితంగా డ్రాపవుట్‌ల సంఖ్య తగ్గుతుందని తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిన విషయం తెలిసిందే. సీబీఎస్ఈతోపాటు అత్యధిక రాష్ట్రాలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. తెలంగాణలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. పదో తరగతితోనే చదువు మానేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో అధికారులకు సూచించారు. ఈ మేరకు ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలను నిలిపివేస్తూ అధికారులు ఇటీవల ప్రకటన విడుదల చేశారు. అయితే విద్యా సంవత్సరం సమీపిస్తున్న దశలో ప్రవేశాలను నిలిపివేయడంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. దీంతో ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌ను విద్యాశాఖలో విలీనం చేయడం ఇప్పటికిప్పుడు సాధ్యం కాదని, ఇది పలు సాంకేతిక సమస్యలతో ముడిపడి ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఆ సమస్యలపై క్షుణ్నంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున దీనిని తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని చెప్పారు.

# తెలంగాణలోనూ వచ్చేది బీజేపీయే

(మొదటి పేజీ తరువాయి)

కోసం రైలు సేవలు వినియోగించుకోవాలన్నారు. రైళ్లు కరెంటుతో నడుస్తాయి కాబట్టి వాటికి పెట్రోల్, డీజిల్ అవసరం ఉండదని గుర్తుచేశారు. ఇరాన్ యుద్ధం మొదలయ్యాక ప్రధాని మోదీ ఇంధనం, ఎరువుల కొరతతోపాటు యుద్ధం వల్ల కలుగుతున్న పలు సమస్యలపై బహిరంగంగా ప్రస్తావించి, ప్రజలకు జాగ్రత్తలు చెప్పడం ఇదే తొలిసారి. రాష్ట్రపర్యటనలో ఉన్న ఆయన.. ఆదివారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్స్‌లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తూ ఈ జాగ్రత్తలు చెప్పారు. ''నా ప్రియమైన తెలంగాణ ప్రజలారా.. మీ అందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు'' అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ.. రాజకీయ విమర్శలు చేయడంతోపాటు, దేశ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. కరోనా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో సమస్యలు పెరిగాయని.. అయినప్పటికీ వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక యూరియా బస్తా అంతర్జాతీయంగా రూ. 3వేల ధర ఉంటే.. భారత్‌లో అదే రూ. 300 కంటే తక్కువగా వస్తోందని గుర్తుచేశారు. అయితే, మన చుట్టుపక్కల జరుగుతున్న (ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్) యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా సమస్యలు మరింతగా పెరిగాయని ఆందోళన వెలిబుచ్చారు. ''యుద్ధ ప్రభావం మనపై తీవ్రంగా పడుతోంది. మనవద్ద పెట్రోల్ బావులు లేవు. ఇతర దేశాలపై ఆధారపడుతున్నాం. యుద్ధంతో ప్రపంచం అంతా పెట్రోలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయి. ఈ సమస్య నుంచి ప్రజలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజలపై భారం వేయకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వమే భరిస్తోంది. సరఫరా గొలుసు (సప్లై చైన్) ఇబ్బందులతో.. విదేశీమారక ద్రవ్యం ఎక్కువగా ఖర్చవుతోంది. దీనిపై మనమంతా కలిసి పోరాడాలి. దేశం కోసం ప్రాణాలు ఇవ్వడమే దేశభక్తి కాదు.. దేశం కోసం బతకడం, దేశ కర్తవ్యం కోసం పాటుపడటం కూడా దేశభక్తే'' అని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలంటే.. వర్క్ ఫ్రం హోమ్, ఆన్‌లైన్, వర్చువల్ మీటింగ్‌లకు ప్రాధాన్యమివ్వాలని ప్రధాని సూచించారు. అలాగే.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలూ చేయాలన్నారు. మంచి నూనె, బంగారం వంటివాటి కొనుగోలుకు విదేశీ మారక ద్రవ్యం ఎక్కువగా ఖర్చవుతోందని గుర్తుచేశారు. ''మంచి నూనె వాడకం తగ్గించినా అది దేశభక్తి అవుతుంది. దేశసేవతోపాటు దేహ సేవ. దీంతో దేశ ఆర్థికవ్యవస్థతోపాటు కుటుంబ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది'' అని వ్యాఖ్యానించారు. ''గతంలో యుద్ధం వచ్చినప్పుడు, ఏదైనా సంకటం వచ్చినప్పుడు ప్రజలు దేశం కోసం బంగారం ఇచ్చేవారు. ఇప్పుడలా బంగారం దానం చేయాల్సిన అవసరం లేదుగానీ.. దేశ ప్రయోజనాల నిమిత్తం ఏడాది వరకూ.. ఇంట్లో ఏ శుభకార్యమైనా సరే.. బంగారం కొనకూడదని నిర్ణయం తీసుకోండి. దీంతో విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది''

అని సూచించారు. గతంలో మన దేశం రాగిని ఎగుమతి చేసేదని.. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ధర్నాలు, ఆందోళనలతో కాపర్ ప్లాంట్లు మూతపడడమే అందుకు కారణమన్నారు. ఇప్పుడు రాగి దిగుమతుల కోసం విదేశీ మారకద్రవ్యాన్ని ఎక్కువగా వినియోగించాల్సి వస్తోందన్నారు. విదేశాల్లో పెళ్లిళ్లు, పర్యాటకాన్ని ఏడాదిపాటు వాయిదా వేసుకోవాలన్నారు. దేశంలో పర్యాటక ప్రాంతాలు చాలానే ఉన్నాయని.. ఇక్కడ కూడా పర్యటించవచ్చని పేర్కొన్నారు. ''మనం వ్యవసాయం కోసం రసాయన ఎరువులు వాడుతున్నాం. దీంతో భూమాత ఇబ్బంది పడుతోంది. ఇప్పుడు భూమిని కాపాడుకోకుంటే భవిష్యత్తులో మరిన్ని కష్టాలు వస్తాయి. అందుకే రసాయన ఎరువుల వినియోగం 50 శాతానికి తగ్గించాలి. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి. దీంతో మనం విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడంతోపాటు భూమాతనూ కాపాడుకోగలం. అలాగే.. పొలాల్లో డీజిల్ పంప్ స్థానంలో సౌరవిద్యుత్తు మోటార్లు వాడాలి'' అని ప్రధాని పిలుపునిచ్చారు. అలాగే స్థానిక ఉత్పత్తులు వినియోగించి విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడాలన్నారు. ''ఇప్పుడు వినియోగిస్తున్న విదేశీ వస్తువులు పారవేయమని చెప్పను. కానీ, కొత్తగా విదేశీ వస్తువులు కొనద్దు. మనం నిత్యం వినియోగించే వస్తువుల్లో చాలావరకూ విదేశాల నుంచి వచ్చేవేనని చాలామందికి తెలియదు. ఇంటికి ఉపయోగించే వస్తువుల జాబితా తయారుచేయండి. కత్తెర, టూత్ పేస్ట్.. ఇలా ఎన్నో వస్తువులున్నాయి. వాటన్నింటి విషయంలో స్వదేశీ ఉత్పత్తులకు మారండి. ప్రతి పౌరుడూ నిజాయతీతో వ్యవహరిస్తే దేశ అభివృద్ధి'' అని ప్రధాని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమని ప్రధాని మోదీ తేల్చిచెప్పారు. తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడం ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని.. అందులో భాగంగానే రూ.వేల కోట్ల పనులకు తాను శంకుస్థాపనలు చేశానని గుర్తుచేశారు. ''దేశంలోని 14 పారిశ్రామిక కారిడర్లలో ఇక్కడ ఒకటి వస్తుంది. జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతంతో స్థానిక రైతులు, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దేశంలో 7 పీఎం టెక్స్‌టైల్ పార్కులలో ఒకటి వరంగల్ కాకతీయ పార్క్. దాంతో లక్షల ఉద్యోగాలొస్తాయి. అక్కడి రైతులకు లబ్ధి కలగనుంది. వేల కోట్ల రూపాయల కేంద్ర ప్రోత్సాహక నిధులతో వరంగల్ పత్తి రైతులకు లాభం కలగనుంది. ఇక దిగుమతులపై ఆధారపడే అవసరం ఉండదు'' అని ఆయన పేర్కొన్నారు. ''అసోంలో గతంలో కొద్దిమంది మాత్రమే బీజేపీ ఎమ్మెల్యేలు ఉండేవారు. కానీ ఇప్పుడక్కడ వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్ కొట్టాం. పదేళ్ల క్రితం 3 ఎమ్మెల్యే సీట్లున్న బెంగాల్‌లో ఇప్పుడు 200కి పైగా సాధించి తొలిసారి అధికారం చేపట్టాం. ఇప్పుడు ఇక్కడి (తెలంగాణలో) బీజేపీ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే.. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ వచ్చేది బీజేపీ సర్కారే అని స్పష్టమవుతోంది'' అని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశం మొత్తంలో ఒకప్పుడు బీజేపీ కేవలం రెండే రెండు సీట్లు గెలిస్తే.. అందులో ఒకటి తెలంగాణ నుంచి గెలిచిందేనని

గుర్తుచేశారు. ''అప్పటి నుంచే బీజేపీకి ఇక్కడి ప్రజలు మద్దతు పలుకుతున్నారు.. ఇక్కడి కుటుంబ రాజకీయాలతో ప్రజలు విసుగెత్తిపోయారు.. బీజేపీ కోసం ఎదురుచూస్తున్నారు.. అగ్లీ బార్.. మోదీ సర్కార్.. (వచ్చేసారి మోదీ సర్కారు)'' అని నినదించారు. శనివారం తాను బెంగాల్‌లో ఉన్నానని.. అక్కడ కనిపించిన విజయోత్సాహం తెలంగాణలోనూ కనిపిస్తోందని ఆనందంగా చెప్పారు. ''కాంగ్రెస్ అవినీతిని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించింది. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేసింది. ఆ పార్టీ నుంచి టీఎంసీ అన్ని దురలవాట్లనూ నేర్చుకుని మరిన్ని తప్పులు చేసింది. ప్రజలను బేడీలతో బంధించింది. అక్కడ బీజేపీ.. టీఎంసీ ఏకఛత్రాధిపత్యాన్ని ఓడించింది. ఎన్నో ఏళ్ల తర్వాత అక్కడి ప్రజలు నిర్భయంగా ఊపిరి పీల్చుకుంటున్నారు'' అని వివరించారు. దేశవ్యాప్తంగా బీజేపీ సాధిస్తున్న విజయాలు కేవలం రాజకీయ విజయాలు కాదని.. దేశంలో వస్తున్న మార్పునకు సంకేతమని.. ప్రజలు ఇప్పుడు కుటుంబ రాజకీయాలను తిరస్కరిస్తున్నారని ప్రధాని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ వల్లే మావోయిస్టుల అంతం ఆలస్యం..

దేశంలో కేవలం 3 రాష్ట్రాల్లోనే కాంగ్రెస్ సీఎంలు ఉన్నారని ప్రధాని గుర్తుచేశారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాక.. ఇచ్చిన హామీలను మరచిపోవడం కాంగ్రెస్ కు అలవాటైపోయిందని దుయ్యబట్టారు. ''హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఇచ్చిన హామీలన్నీ మరిచారు. తెలంగాణలోనూ అంతే. కాంగ్రెస్ వామపక్షాలను మించిన మావోయిస్టుగా.. ముస్లింలీగ్ కంటే ఎక్కువ ముస్లింలీగ్‌గా మారింది. అందుకే కాంగ్రెస్ ను ఎంఎంసి.. ముస్లిం లీగ్, మావోవాదీ కాంగ్రెస్ గా పేర్కొంటున్నారు'' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతోనే తెలంగాణలో మావోయిస్టులు పెరిగారని.. ఇప్పుడు వారు చివరిశ్వాస తీసుకుంటుంటే, కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణ పోలీసులకు స్వాతంత్రం ఇచ్చి ఉంటే.. మావోయిస్టుల అంతం ఎప్పుడో అయ్యేదన్నారు. కానీ ఇక్కడ సహకారం లభించలేదని.. అందుకే మావోయిస్టుల అంతం ఆలస్యమైందని.. నేడు తెలంగాణ మావో విముక్త రాష్ట్రంగా మారిందని పేర్కొన్నారు. ప్రధాని ప్రసంగించే సమయంలో.. సభకు వచ్చిన పలువురు ఆయన చిత్రపటాలు ప్రదర్శించారు. వారంతా ఆయన్ను చూసేందుకు ముందుకు వస్తుండడంతో ప్రధాని తన ప్రసంగాన్ని ఆపి.. ''దయచేసి ముందుకు రావద్దు.. చేతులు జోడించి నమస్కరిస్తున్నా. నాకోసం తెచ్చిన చిత్రాలు ప్రదర్శించవద్దు. కింద పెట్టేయండి. వెనకవారికి కనిపించడం లేదని జనం అరుస్తున్నారు. పోస్టర్లు, జెండాలు కింద పెట్టండి'' అని విజ్ఞప్తి చేశారు. ఆ చిత్రపటాలను ఎస్పీజీ సిబ్బంది తీసుకుంటారని చెప్పారు. ''వాటి వెనుక మీ చిరునామా ఉంటే నేను ఉత్తరం రాస్తా'' అని నచ్చజెప్పారు. ''మీ ప్రేమ నాపై ఉంటుంది. మీరు కురిపిస్తున్న ప్రేమ నా అదృష్టం. మీరు కాస్త శాంతిస్తే నేను నా ప్రసంగం కొనసాగిస్తాను'' అని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

## మాకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతుల కోసం ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక సింగిల్ విండో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా ఆదివారం పలు ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రధాన మంత్రి మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా హాజరై మాట్లాడారు. ఇది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని, అభివృద్ధి ఉత్సవమని అభిప్రాయపడ్డారు. ఇటీవలే ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయని, ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆకాంక్షించారు. జాతీయ భద్రత, జాతీయ అభివృద్ధి అత్యంత ప్రాధాన్య అంశాలని, మొదట దేశం, తర్వాత ప్రజలు, ఆ తర్వాతే పార్టీ అని స్పష్టం చేశారు. ఆ స్ఫూర్తితోనే వికసిత్ భారత్-2047ను మోదీ ప్రకటించారని, అందులో తెలంగాణ భాగస్వామ్యం కూడా ఉందన్న విషయాన్ని గుర్తిం చాలని కోరారు. దేశం విషయంలో కేంద్రంతో కలిసే ఉంటామని చెప్పారు. వికసిత్ భారత్-2047 ద్వారా భారతదేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే అంశంపై ప్రధాని మాట్లాడిన సమయంలోనే.. 'తెలంగాణ రైజింగ్ - 2047'ను దానికి అనుసంధానం చేశామని గుర్తు చేశారు. తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని పూర్తి సహకారం అందిస్తారనే విశ్వాసం తనకు ఉందన్నారు. తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు తాము ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా.. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ మహా నగరాలను అభివృద్ధి చేయాలని అన్నారు. జాతీయ ప్రాధాన్యతతో ఈ మెట్రో నగరాల్లోని ప్రాజెక్టుల ఆమోదానికి పీఎంవో సింగిల్ విండో టాస్క్‌ఫోర్స్ ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణకు సంబంధించిన పలు ప్రాజెక్టుల విషయమై ప్రధాని మోదీతోపాటు కేంద్ర మంత్రులను అనేక సార్లు తాను కలిశానని గుర్తు చేశారు. రాష్ట్రం నుంచి కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కూడా తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించేలా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# నాతో కలవండి!

(మొదటి పేజీ తరువాయి)

పోసుకుంటున్నాయని చెప్పారు. సైబరాబాద్ సామర్థ్యం కేవలం దేశానికే పరిమితం కాదని, ఇది గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. తెలంగాణను దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు నేడు ప్రారంభమయ్యాయన్నారు. సైబరాబాద్ అతిపెద్ద ఉపాధి కేంద్రంగా మారిందని, సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఈవీ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.

దేశంలో సంస్కరణల ఎక్స్‌ప్రెస్..

ప్రస్తుతం భారత దేశంలో రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా కేవలం ఒక పారిశ్రామిక ప్రాంతం కాదని, స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, అడ్వాన్స్‌డ్ నెట్‌వర్క్‌తో అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఇది ఆకర్షిస్తోందని చెప్పారు. దీనివల్ల వేలాది మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. భారత ఆర్థిక రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వస్త్ర పరిశ్రమ, ఆ పరిశ్రమ ఉద్యోగుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. భారతదేశ వారసత్వాన్ని పునరుద్ధరించడానికే వరంగల్‌లో పీఎం మిత్ర పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే వస్త్ర విప్లవానికి ఇది నాంది పలుకుతుందని, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. దేశంలో సుమారు రూ.2 లక్షల కోట్ల విలువైన హైవేలను నిర్మిస్తున్నామని ప్రధాని వెల్లడించారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపయిందని చెప్పారు. దీంతో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందన్నారు.

### రేవంత్ జీ.. వింటున్నావా?

2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్ల కంటే తక్కువగా ఉండేదని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం ఒక్క తెలంగాణ రాష్ట్రానికే సుమారు రూ.5500 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. 'రేవంత్ జీ.. వింటున్నావా!' అంటూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.50 వేల కోట్ల విలువైన రైల్వే పనులు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఐదు వందే భారత్ రైళ్లు, ఆరు అమృత్ భారత్ రైళ్లు నడుస్తున్నాయని పేర్కొన్నారు. కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టు, కాజీపేట రైల్ అండర్ బైపాస్ లైన్.. రవాణా వేగాన్ని పెంచుతుందన్నారు. మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ కొత్త టెర్మినల్ ప్రారంభించడం ద్వారా తెలంగాణ శక్తి అవసరాలు తీరుతాయని, సప్లై చైన్ బలపడుతుందని అన్నారు. ప్రజలు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి పెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు. సీఎన్‌జీ ఆధారిత గ్యాస్‌ను కేంద్రం ప్రోత్సహిస్తోందన్నారు. ప్రస్తుతం యువత ఎన్నో కలలు కంటోందన్నారు. యువత, రైతుల కలల్ని నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రధాని మోదీని సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా సన్మానించి, నంది మెమెంటోను బహూకరించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కూడా ప్రత్యేకమైన శాలువా, శ్రీ రాముడి జ్ఞాపికను ప్రధానికి బహూకరించారు. ప్రధాని మోదీ హెచ్‌ఐసీసీలో సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి 'నాతో కలవండి' అంటూ చేసిన వ్యాఖ్య చర్చనీయాంశంగా మారింది. అటు సోషల్ మీడియాలో, ఇటు ముఖాముఖి చర్చల్లోనూ దీనిపైనే చర్చ నడిచింది. మోదీ ఆ మాట ఎందుకు అన్నారోనని, ఆయన అన్నారంటే దాని వెనుక ఏదో అర్థం, ఉద్దేశం ఉండే ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బీజేపీ సభలోనూ మోదీ ప్రసంగం కంటే కూడా 'నాతో కలవండి' అనే మాటపైనే ఎక్కువమంది ఆసక్తిగా మాట్లాడుకున్నారు. గుజరాత్‌కు ఆనాడు ప్రత్యేకంగా వచ్చిందేమీ లేదని చెప్పడం కోసమే ఆ మాట అన్నారా? లేక నిజంగానే వేరే ఉద్దేశంతో అన్నారా.? లేదంటే సరదాగా అన్నారా.? అనేదానిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది.

# అబద్ధాలతో కాంగ్రెస్ మోసం

## రాష్ట్రంలో రాబోయేది బీజేపీనే: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 10:

తెలంగాణ రాష్ట్రం పదేళ్లు ఒక కుటుంబం చేతిలో బందీ అయిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని ఆ కుటుంబం అప్పులపాలు చేసిందని ఆరోపించారు. ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ అబద్ధాల గ్యారంటీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అదే పార్టీ ఇప్పుడు తెలంగాణకు బీజేపీ ఏం చేసిందంటూ ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదివారం పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు సీఎం రేవంత్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ''కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి హిందువులు ఓట్లు వేయలేదా? కాంగ్రెస్ పార్టీలో హిందువులు ఉండకూడదా?'' అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఆర్థికంగా దేశంలోనే శక్తిమంతంగా ఎదగడానికి మోదీ నాయకత్వంలోని కేంద్రం గత 11 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందని తెలిపారు. సన్నబియ్యంలో 80 శాతం ఖర్చు కేంద్రం భరిస్తుంటే, 20 శాతం పెడుతున్న వాళ్లు గొప్పలు చెప్పుకొంటున్నారని విమర్శించారు. మోదీ ప్రధాని అయ్యాక రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు 2400 కిలోమీటర్ల నేషనల్ హైవేలు ఉంటే.. గడిచిన పదకొండేళ్లలో 2600 కిలోమీటర్లు పెరిగాయని తెలిపారు. తాజాగా మరికొన్ని ఆ ఖాతాలో చేరుతున్నాయన్నారు. గతంలో ప్రధాని మోదీ రామగుండం ఫర్టిలైజర్స్, ఎన్టీపీసీ పనులు ప్రారంభించడానికి తెలంగాణకు వస్తే.. ఆనాటి సీఎం కేసీఆర్ హాజరు కాలేదని గుర్తు చేశారు. రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్న కేంద్రం వివక్ష చూపించకుండా పనిచేస్తుందని, తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తుందన్నారు.

# పార్టీకి తలవంపులు తేను

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 10:

పార్టీ, కార్యకర్తలు తలవంచుకునే పని తాను ఏనాడూ చేయనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై అంటూ పార్టీ తలెత్తుకునేలా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. ఆదివారం పరేడ్ గ్రౌండ్‌లో చేపట్టిన బీజేపీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ''నన్ను రాజకీయంగా ఎదుర్కొనడం చేతగాని మూర్ఖులు.. ఏదో చేసి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కానీ, నేను ఫాంహౌస్‌లో ఎలుకను కాదు. నాపై కుట్రలు చేస్తే భయపడను. నేను నా అయ్యపేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదు. నా తాత పేరు చెప్పి రాలేదు. కమలం జెండాను పట్టుకొని కిందిస్థాయి నుంచి ఎదిగిన కార్యకర్తను. నరేంద్రమోదీ శిష్యునిగా క్రమశిక్షణతో పార్టీ కోసం పనిచేస్తున్నాను. బీజేపీకి తలవంపులు తెచ్చే పని చేయను. తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మకండి'' అని బండి సంజయ్ అన్నారు. జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని, పైసలు పడతయా అని బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, అయితే పశ్చిమ బెంగాల్, అసోంలో గెలుపుతో ఆ నినాదం వారిని భయపెడుతోందని తెలిపారు. జై శ్రీరామ్ నినాదమే గడీలను బద్దలు కొట్టి కేసీఆర్‌ను ఫాంహౌస్ కు పరిమితం చేసిందన్న విషయాన్ని ఆయన కుటుంబం గుర్తుంచుకోవాలని హెచ్చరించా రు. సనాతన ధర్మాన్ని హేళన చేస్తే ఊరుకునేది లేద ని, 80 శాతం హిందువుల కోసం బీజేపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తాము ఒక వర్గానికి కొమ్ము కాయమని, ఒక వర్గాన్ని కించపరచబోమని చెప్పారు. ''మేం అల్లాను కించ పరచలేదు. ఏసు ప్రభువును కించపరచలేదు. మా రాముడిని, భగవం తుణ్ణి కించపరిస్తే ఊరుకునేది లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి'' అని సంజయ్ హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇస్తున్న నిధులతోనే తెలంగాణ ప్రభుత్వం నడుస్తోందని, లేదంటే కాంగ్రెస్ పాలన సాగించే పరిస్థితే లేదని అన్నారు.

సంచిక: 343 వార్త వేదిక సూర్య హైదరాబాద్ సోమవారం, మే 11, 2026

# గండిపేట్‌లో నిర్మాణ కార్మికుల సమస్యలపై బంద్‌కు మద్దతు కోరిన కార్మిక సంఘాలు



మైలర్ దేవ్ పల్లి, మే 10 ( వార్త వేదిక సూర్య ) :

గండిపేట్ మండల పరిధిలో పనిచేస్తున్న సుమారు 15 వేల మంది సెంటరింగ్ మరియు షట్టరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గ్రేటర్ హైదరాబాద్ సెంటరింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు కె. కృష్ణా, ఎన్. అశోక్, బట్ట శ్రీనివాస్, ఎస్. రాములు తదితరులు గోరుకంటి విటల్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సీతారాం ధూలిపాళ, గుట్టమీది నరేందర్‌లను కలిసి తాము చేపట్టనున్న బంద్‌కు మద్దతు కోరారు. ఈ సందర్భంగా కార్మికులు తమ ప్రధాన డిమాండ్లను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. హెచ్ఎండీఏ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనుల్లో కనీసం 70 శాతం స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించాలని, నిర్మాణ కార్మిక సంక్షేమ నిధులను వెంటనే కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. అలాగే ప్రమాద మరణ పరిహారాన్ని ప్రస్తుతం ఉన్న రూ.6--8 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచాలని, వృద్ధ నిర్మాణ కార్మికులకు నెలకు రూ.3 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.అర్హులైన కార్మికులకు ఈఎస్ఐ ఆరోగ్య కార్డులు, ప్రమాద బీమా అమలు చేయాలని, సెంటరింగ్ మరియు షట్టరింగ్ పనులకు చదరపు అడుగుకు రూ.51 రేటును ప్రమాణీకరించాలని, కనీస వేతనాలు మరియు వి.డి.ఏలను కచ్చితంగా అమలు చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు.ఈ సందర్భంగా స్పందించిన సీతారాం ధూలిపాళ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న స్థానిక నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని కోరారు. కార్మిక సంఘాలు చేపట్టనున్న కార్యక్రమానికి తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

# మోదీ సభకు 'రాజేంద్రనగర్' కేడర్ జైత్రయాత్ర!



**- తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 2000 మందితో భారీ ర్యాలీ**

**- 25 బస్సులు, 100 కార్లలో పరేడ్ గ్రౌండ్స్‌కు తరలింపు**

మైలర్ దేవ్ పల్లి, మే 10 (వార్త వేదిక సూర్య ) :

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి జనప్రవాహం కదిలింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల నుండి భారీ ఎత్తున జన సమీకరణ చేపట్టారు. దుర్గా నగర్ చౌరస్తా వద్ద శ్రీనివాస్ రెడ్డి పార్టీ జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించారు.

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణకు వస్తున్న నేపథ్యంలో, ఆయనకు అపూర్వ స్వాగతం పలికేందుకు నియోజకవర్గ శ్రేణులు సన్నద్ధ మయ్యాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని, తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ గడ్డపై బీజేపీ పట్టును చాటేలా ఈ భారీ జన



సమీకరణ చేసినట్లు ఆయన తెలిపారు. సుమారు 25 బస్సులు, 100 కార్లు మరియు భారీ బైక్ ర్యాలీతో కార్యకర్తలు మైలార్ దేవ్‌పల్లి డివిజన్ నుండి సుమారు 2000 మంది యువకులు, మహిళలు మరియు పార్టీ అభిమానులు సభకు వెళ్లారు. "భారత్ మాతా కీ జై", "మోదీ నాయకత్వం వర్ధిల్లాలి" అనే నినాదాలతో మైలార్‌దేవ్‌పల్లి పరిసరాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకురాళ్లు, బీజేవైఎం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రధాని సభను విజయవంతం చేయడం ద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీకి కొత్త ఊపు వస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# నూతన వధూ వరులను ఆశీర్వదించిన కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మే 10 (వార్త వేదిక సూర్య):-

వరంగల్ కి చెందిన తమ బందువు భానోత్ లక్ష్మి,రాజ్ కిరణ్ నాయక్ కుమారుడు సందీప్ నాయక్ --పూజరాణి గారి వివాహం హైదరాబాద్ లోని చంద్రయణ్ గుట్ట కాటేదాన్ లో గల వైట్ ప్యాలెస్ పంక్షన్ హాల్ లో జరుగగా అట్టి కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్

# ఏ గ్రామానికి పోయినా రైతులకు కన్నీళ్లే మిగిలాయి : హరీష్ రావు


మెదక్/చేగుంట: కొనుగోలు కేంద్రాల్లో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నా.. రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు.కాంగ్రెస్ వాళ్లే కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చునని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. చేగుంట మండలం కర్ణాల్పల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో దారుణంగా ఫెయిల్ అయ్యింది. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందన్నారు.కర్ణాల్పల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభించి 25 రోజులైంది. ఇప్పటివరకు కేవలం రెండే లారీలు వచ్చాయి.పది రోజులకు ఒక లారీ వస్తే ఈ వడ్లన్నీ ఎప్పుడు కొనాలి.? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు వడ్లు తడిసి, మళ్లీ ఆరబెట్టినా కొనలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఏ గ్రామానికి పోయినా రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రేవంత్ రెడ్డి గారు.. ఇంతవరకు వడ్ల కొనుగోళ్లపై ఒక్క రోజైనా కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టారా? మీ మంత్రులతో ఒక్క మీటింగ్ అయినా చేశారా..?మీకు ఢిల్లీకి పోవడం, హైదరాబాద్ కు రావడం తప్ప వేరే పనే లేదా? ఢిల్లీకి వెళ్లి కప్పం కట్టడం తప్ప.. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతుల కష్టాలు ముఖ్యమంత్రికి, మంత్రులకు పట్టవా..? అని ప్రశ్నించారు.

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు ఏ ఒక్క మంత్రి అయినా వడ్ల కొనుగోళ్లపై సమీక్ష చేశారా..?ఈ ప్రభుత్వానికి రైతులంటే లెక్క లేదు, పట్టింపు లేదు, చిన్నచూపు ఉన్నందు వల్లే ఈ దుస్థితి దాపురించింది. ఏసీ రూముల్లో కూర్చుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన ఒకసారి పోలీసులను పక్కనపెట్టి రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు తిరిగితే రైతుల కన్నీళ్లు, కష్టాలు ఏంటో అర్థమవుతాయి.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆ పార్టీ సర్పంచులే ఇవాళ వడ్లు కొనాలని కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారు. అంటే మీ ప్రభుత్వ పరిస్థితి ఎంత దయనీయంగా, దారుణంగా తయారైందో ఒకసారి అర్థం చేసుకోవాలి.

ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేయలేదు..

ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియాలో ట్వీట్లు చేస్తే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్న ముఖ్యమంత్రికి.. రైతుల బాధల గురించి ఇంటెలిజెన్స్, పోలీసులు నివేదికలు ఇవ్వడం లేదా..?మక్కలు, శనగలు, సన్ ఫ్లవర్ అమ్మిన



రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేయలేదని హరీష్ రావు అన్నారు. జొన్నల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభమే కాలేదు.35 రోజుల నుంచి సన్ ఫ్లవర్ కొనుగోళ్లు ఆగిపోయాయి. కుప్పల కింద ఆ పంటకు చెదలు పడుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదు.సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో జరిగిన అవినీతి వల్లే నేడు అది దివాలా తీసింది. ఆ సంస్థ చీూా కావడంతో బ్యాంకులు అప్పులివ్వడం లేదు.దాంతో దొడ్డిదారిన కోఆపరేటివ్ బ్యాంకు నుంచి మార్క్ ఫెడ్ కు, అక్కడి నుంచి సివిల్ సప్లైస్ కు డబ్బులు మళ్లించారు. మీ అవినీతి, తప్పులకు రైతులను బలిచేస్తున్నారు. రేషన్ షాపుల్లో ఏళ్ల తరబడి నిల్వ ఉన్న సుమారు రూ. 500 కోట్ల విలువైన దొడ్డు బియ్యం పురుగులు పట్టి ముక్కిపోయాయి.

వాటిని అమ్మి రికవరీ చేయాలన్న కనీస సోయి, బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు.ముఖ్యంగా చేగుంట మండలంలోని 10 గ్రామాల్లో వడగండ్ల వాన వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగింది.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వరుసగా మూడు యాసంగి సీజన్లలో రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే మేల్కొని లారీలు పంపించి, కాంటాలు పెట్టి వడ్లు కొనాలి. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులం అంతా కలెక్టరేట్లను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. హరీష్‌రావుతోపాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## ఓటర్ జాబితా సవరణ కేంద్రాలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, మే 10(వార్త వేదిక సూర్య)

బౌద్ధనగర్ డివిజన్ అశోక్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద మరియు కుమ్మరి లేన్ కౌసర్ లోని వివిధ వార్డులో చేసిన ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ( ఎస్ఐఆర్) సహాయత కేంద్రాలను అదివారం మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, జాల సాయి,పాక సాయి,కలిం, మస్తాన్ బాబా, సుంకు రామచందర్, గీత, రేణుక, సుమలత, నందిత తదితరులు పాల్గొన్నారు

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 10 (వార్తా వేదిక సూర్య ):-



హైదరాబాద్ లోని హైటెక్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి కుమారుడు అజిత్ రెడ్డి - లక్ష్మి సౌజన్య ఐపీస్ గార్ల వివాహ వేడుకలలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించి కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మే 10 (వార్త వేదిక సూర్య):-



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొర్రోనితండ గ్రామానికి చెందిన కొర్ర బాలు నాయక్ -బిచ్చి గార్ల కుమార్తె కొర్ర సరిత - రవి తేజ నాయక్ లా వివాహం చిన్నఅడిశర్ల పల్లి ప్రేమ్ కన్వెన్షన్ హాల్ లో జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కొర్ర శ్రీను,లాల్సింగ్,సూక్య, కిషన్,పాండు,బద్దు శివ,రవి నాయక్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మే 10 (వార్త వేదిక సూర్య ):-

చందంపేట మండలం పోల్య నాయక్ తండాలో జరిగిన కుమార్ - నందిని ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాసాని రాజవర్ధన్ రెడ్డి,సర్పంచులు ఇస్లావత్ వెంకట్రామ్, ఇస్లావత్ గోపాల్, మాజీ ఎంపీటీసీ బలవద్ది రాజ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు



# మోడీ 'గుజరాత్ మోడల్' కోసం రేవంత్ పాకులాట.. 'ప్రైవేట్ కాంగ్రెస్ ఫ్రాంచైజీ' నడుపుతున్నారా ఏంటీ?

హైదరాబాద్, మే 10 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న ద్వంద్వ నీతిని, సిద్ధాంత విరుద్ధమైన పోకడలను ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు (మీజ ఋుంశీయబ ాత్ఞుఋుఅ) తీవ్రంగా దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి నిస్సిగ్గుగా "గుజరాత్ మోడల్"ను కీర్తించడం వెనుక అసలు అంతర్యమేమిటి? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో సాగుతున్నది కాంగ్రెస్ పాలనా లేదా "బడే భాయ్" దోస్తానా ముసుగులో జరుగుతున్న బీజేపీ అనుకూల పాలనా? అని రేవంత్‌ను శ్రవణ్ నిలదీశారు. జ౯ఎ ఉ రాశీఘ్రీ +బఋనవం

గడిచిన 12 ఏళ్లుగా రాహుల్ గాంధీ "గుజరాత్ మోడల్" అనేది అది కొద్దిమంది కార్పొరేట్ శక్తుల దోపిడీ అని, సామాజిక విభజన అని దేశవ్యాప్తంగా పోరాడుతున్నారు. కానీ, రేవంత్ రెడ్డి మాత్రం తన వి1 ట్రిలియన్ ఎకానమీ కల సాకారం కావడానికి అదే గుజరాత్ నమూనాను బెంచ్ మార్క్‌గా తీసుకోవడం గమనార్హం. తన నాయకుడు 'పీడకల' అని అభివర్ణించే గుజరాత్ అభివృద్ధి నమూనాను.. ముఖ్యమంత్రి 'స్వప్నం' అని ఎలా అంటారు? అనిని డాక్టర్ శ్రవణ్ ప్రశ్నించారు.తెలంగాణ వార్తలు

**దౌత్యమా? లేదా కుట్రనా?**

గుజరాత్ నమూనాను పేదల వ్యతిరేక నమూనాగా కాంగ్రెస్ అధిష్టానం పరిగణిస్తుంటే.. రేవంత్ మాత్రం దాన్ని ఒక "అద్భుత విజన్" అని కొనియాడుతున్నారని శ్రవణ్ దుయ్యబట్టారు. ఇది కేవలం అభిప్రాయ భేదం కాదు, కాంగ్రెస్ సిద్ధాంతాలనే తుంగలో తొక్కి సాగిస్తున్న రాజకీయ కుట్రలా కనిపిస్తోందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఒక "ప్రైవేట్ ఫ్రాంచైజీ"లా నడుపుతూ, గాంధీ కుటుంబ రోడ్ మ్యాప్‌నకు పాతరేస్తున్నారా? అని ఎమ్మెల్సీ మండిపడ్డారు.

'బడే భాయ్' భక్తి.. కమలం బాటలో హస్తం!

ప్రధాని మోదీ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ చూపిస్తున్న "బడే భాయ్" (పెద్దన్న) భక్తి ఇప్పుడు పరాకాష్టకు చేరిందని శ్రవణ్ ధ్వజమెత్తారు. కేంద్రం పట్ల ఆయన చూపిస్తున్న ఈ అతిశయ భక్తి ఏఐసిసి (ూ×జజ) జాతీయ వ్యూహానికి పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తన పంథాను 'సంక్షేమం' నుండి 'పెట్టుబడిదారీ' విధానానికి మార్చేసిందని, గిఫ్ట్ సిటీలు, ఇండస్ట్రియల్ కారిడార్ల పేరుతో 'హస్తం' గుర్తుతో గెలిచి 'కమలం' అజెండాను అమలు చేస్తున్నారని రేంత్ సర్కార్‌ను కడిగిపారేశారు శ్రవణ్.

**శ్వేతపత్రం డిమాండ్**

కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంతో సాగిస్తున్న ఈ "అపవిత్ర కలయిక" వల్ల తెలంగాణకు నిజంగా లాభం చేకూరితే, ఆ ఆధారాలేవీ? అని శ్రవణ్ ప్రశ్నించారు. కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలపై, రాష్ట్రానికి వచ్చిన నిధులపై తక్షణమే శ్వేతపత్రం (ఔష్ట్రఉవ ్రాఋుజూవతీ) విడుదల చేయాలని డాక్టర్ శ్రవణ్ దాసోజు డిమాండ్ చేశారు.

ఈ "బడే భాయ్" బంధం వల్ల రాష్ట్ర ఖజానాకు అదనంగా వచ్చిన పైసలెన్ని?

అని ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి సూటి ప్రశ్న వేశారు. "తెలంగాణలో రాహుల్ గాంధీ అభివృద్ధి నమూనాను కాదని, మోదీ గుజరాత్ మోడల్‌ను అమలు చేయడానికి రేవంత్ రెడ్డికి ఏమైనా ప్రత్యేక ఫ్రాంచైజీ హక్కులు ఇచ్చారా? అన్నది కాంగ్రెస్ పార్టీ తేల్చాలి" అని శ్రవణ్ దాసోజు డిమాండ్ చేశారు. జనం ఓటేసింది 'హస్తం' గుర్తుకు, కానీ అది 'కమలం'లా పనిచేస్తుంటే చూస్తూ ఊరుకోరని.. తెలంగాణ ప్రజలు మోడీ నమూనాను కాదు, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కోరుకుంటున్నారని శ్రవణ్ హెచ్చరించారు.

# అగ్రికల్చర్ వర్సిటీలో ఉద్యోగాలు.. నేడు, రేపు ఇంటర్వ్యూలు

హైదరాబాద్, మే 10 ( వార్త వేదిక సూర్య ) ::

ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనిర్సిటీలో టీచింగ్ అసోసియేట్స్/పార్ట్‌టైం టీచర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్టు రిజిస్ట్రార్ తెలిపారు. అగ్రోనామి-1, జెనిటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్-1, అగ్రికల్చర్ ఎకానమీ-1, సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ-1, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్-1, హార్టికల్చర్-1, యానిమల్ ప్రొడక్షన్-1 ఖాళీలున్నట్టు పేర్కొన్నారు. సంబంధిత విభాగంలో ఎంఎస్సీ(అగ్రికల్చర్), ఎం ఎస్సీ(హార్టికల్చర్), ఎంవీఎస్‌సీ, పీహెచ్‌డీ/నెట్ పూర్తిచేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. రెండేళ్ల టీచింగ్ అనుభవం, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. అగ్రోనమి, జెనిటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, అగ్రికల్చర్ ఎకానమీ విభాగాలకు సోమవారం, సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్, హార్టికల్చర్, యానిమల్ ప్రొడక్షన్ విభాగాలకు మంగళవారం ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

# అమ్మ ప్రేమకు వందనం.. స్ఫూర్తిదాయకంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు

మైలర్ దేవ్ పల్లి, మే 10 ( వార్త వేదిక సూర్య ) :

అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా తల్లుల సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, మహిళలు, యువత కలిసి మాతృమూర్తుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేస్తూ కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం తల్లులకు ప్రత్యేక బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అమ్మ ప్రేమ, త్యాగం, ఆప్యాయతకు ఈ ప్రపంచంలో ఎలాంటి ప్రతిఫలం లేదని, ప్రతి మనిషి జీవితంలో అమ్మే తొలి గురువు, తొలి దేవత అని పేర్కొన్నారు. మన విజయాల వెనుక తల్లిదండ్రుల ఆశీస్సులు, కష్టాలు ఉంటాయని తెలిపారు. తల్లిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మాతృమూర్తుల సేవలను ఎప్పటికీ మరవకూడదని అన్నారు.మాతృ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, తల్లిపట్ల ప్రేమ, కృతజ్ఞత, గౌరవాన్ని వ్యక్తం చేసే పవిత్రమైన సందర్భమని పేర్కొన్నారు. సమాజంలో కుటుంబ విలువలను కాపాడటంలో తల్లుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయత, ఆనందం, భావోద్వేగాల నడుమ కొనసాగి పాల్గొన్న



వారందరినీ ఆకట్టుకుంది. చివరగా నిర్వాహకులు తల్లులందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ ఫ్లెక్సీల తొలగింపుపై 'కమలదళం' గర్జన!




**- బీజేపీ ఫ్లెక్సీల తొలగింపుపై 'కమలదళం' గర్జన!**

**- జీహెచ్ఎంసీ తీరుపై సురెడ్డి వినయ్ రెడ్డి ఆగ్రహం**

**-అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా? అంటూ ప్రశ్నల వర్షం**



మైలర్ దేవ్ పల్లి, మే 10 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రచార సామగ్రిని లక్ష్యంగా చేసుకుని జీహెచ్ఎంసీ అధికారులు చేపడుతున్న చర్యలపై బీజేపీ నాయకత్వం తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోస్టర్లు, పార్టీ బ్యానర్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించడాన్ని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి తమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సమాన హక్కు ఉంటుందని గుర్తు చేశారు. అనుమతులతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా తొలగించడం అధికారుల అతి ఉత్సాహానికి నిదర్శనమని విమర్శించారు. కేవలం బీజేపీ ఫ్లెక్సీలనే టార్గెట్ చేస్తూ, ఇతర పార్టీల బ్యానర్లను యధాతథంగా ఉంచడం అధికారుల ద్వంద్వ వైఖరిని బయటపెడుతోందని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి మేరకే అధికారులు ఇలాంటి వివక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని వినయ్ రెడ్డి ఆరోపించారు. అధికార దుర్వినియోగంతో బీజేపీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే పార్టీ నిశ్శబ్దంగా ఉండదు అని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, రాజకీయ ప్రయోజనాల కోసం పని చేయవద్దని డిమాండ్ చేశారు. వరుసగా జరుగుతున్న ఈ పరిణామాలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో జీహెచ్ఎంసీ కార్యాలయాలను ముట్టడిస్తామని సురెడ్డి వినయ్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలను రెచ్చగొట్టే చర్యలు మానుకోకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి

**ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు**

**రాజేంద్రనగర్‌లో 18 శాఖల కార్యదర్శుల విస్తృత స్థాయి సమావేశం**




మైలర్ దేవ్ పల్లి, మే 10 ( వార్త వేదిక సూర్య ) :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం ప్రజా పక్షాన నిలబడి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేయాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ రావు పిలుపునిచ్చారు. ఆదివారం రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని ఏ.ఆర్. దేవరాజ్ భవన్‌లో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన 18 శాఖల కార్యదర్శులు, ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పుస్తకాల నర్సింగరావు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణం కీలకమని పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా శాఖా సమా వేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర, జిల్లా కమిటీలు ఇచ్చే పిలుపులతో పాటు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై నిరంతరం పోరాడాలన్నారు. మండలంలోని అర్హులైన నిరుపే దలందరికీ తక్షణమే డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. త్వరలోనే మండలంలో అఖిల భారత యువజన సమైక్య అఖిల భారత విద్యార్థి సమైక్య మండల మహాసభలను అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖా కార్యదర్శులు జి. సత్యం, జె. సదా నంద గౌడ్, సయ్యద్ కాజా, పాండు, సాబేరు, హుస్సేన్ భాయ్, పుష్ప, శాంతమ్మ, స్వరూప, వాణి, కృష్ణ, కాజా, ప్రతాప్ రెడ్డి, నవీన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.






# 41 సార్లు రక్తదానం: రక్తదాత నరేందర్ బాబుకు ఘన సన్మానం

మైలర్ దేవ్ పల్లి, మే 10 ( వార్త వేదిక సూర్య ) :

తలసీమియాతో పోరాడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్న తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ వారు ప్రముఖ రక్తదాత నరేందర్ బాబును ఘనంగా సత్కరించారు. ఆదివారం నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చేసిన నిరంతర సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. నరేందర్ బాబు ఇప్పటివరకు 41 సార్లు రక్తదానం చేసి ఎందరో చిన్నారులకు ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసీమియాతో బాధపడే పిల్లల కోసం రక్తదానం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ఈ గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉంది. తోటి రక్తదాతలు చందు, అశోక్‌లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు.ప్రతి రక్తదానం ఒక కొత్త జీవితాన్ని నిలబెడుతుందని, యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తలసీమియా బాధితుల కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న యాజమాన్యానికి ఆయన హృదయపూర్వకకృతజ్ఞతలుతెలియజేశారు.

# శివరాంపల్లిలో హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

మైలర్ దేవ్ పల్లి, మే 10 ( వార్త వేదిక సూర్య ) :



శివరాంపల్లి ప్రాంతంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం శివాంజనేయ దేవాలయ ఆవరణలో మరియు ప్రశాంత్ కాలనీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, వివిధ బాధ్యతగల గ్రూపుల సభ్యులు, యువత ఉత్సాహంగా పాల్గొని సమ్మేళనం విజయవంతానికి తమ మద్దతును ప్రకటించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, హిందూ సమ్మేళనం ద్వారా ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత, హిందూ సంస్కృతి వైభవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. గడపలోపలే కులం... గడపదాటితే హిందువులం... అనే నినాదంతో ప్రతి హిందూ బంధువును సమ్మేళనానికి ఆహ్వానించారు.

హిందూ సమ్మేళనం కార్యక్రమం ఈ నెల 16వ తేదీ శనివారం సాయంత్రం 5:30 గంటలకు శివరాంపల్లి ఊర చెరువు బుధవారం మార్కెట్ గ్రౌండ్స్‌లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ప్రజలను కోరారు.

# లాసెట్‌కు భారీగా దరఖాస్తులు

హైదరాబాద్, మే 10 ( వార్త వేదిక సూర్య ) :

లా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీజీ లాసెట్‌కు రికార్డుస్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. ఈ ఏడాది ఏకంగా 66,620 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. మూడేండ్ల లా కోర్సుకు 47,400, ఐదేండ్ల లా కోర్సుకు 14,020, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పీజీ లాసెట్‌కు 5,200 చొప్పున దరఖాస్తు చేసుకున్నారు.

నిరుడు లాసెట్‌కు 57,700 దరఖాస్తులు రాగా, ఈ ఏడాది 9వేల మంది అధికంగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 13వరకు రూ.4వేలు, 15వరకు రూ.10వేల ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# నేటితో ఇంటర్ ఫీజు గడువు ముగింపు

హైదరాబాద్, మే 10 ( వార్త వేదిక సూర్య ) :



ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు ఇంటర్‌బోర్డు మరో అవకాశమిచ్చింది. రూ.7వేల ఆలస్య రుసుముతో సోమవారం వరకు ఫీజు చెల్లించే చాన్స్ ఇచ్చింది.ఒశీబతీఅర్ ఐవర్‌ఉఅఖ్ఉశీలం

ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు.



## అన్నదాతల అరిగోస

ఖమ్మం ( వార్త వేదిక సూర్య ):


ఆరుగాలం కష్టించి పండించిన పంటను కొనే దిక్కులేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో నెలరోజులుగా ఉంచిన వడ్లు, మక్కజొన్నలను కాపాడుకోలేక ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు నానా అవస్థలు పడుతున్నారు. చేతికొచ్చిన పంటలు అకాల వర్షాలకు దెబ్బతినడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ముత్తగూడెం, తిరుమలాయపాలెం, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి, కూసుమంచి, దమ్మపేట, పాల్వంచ తదితర మండలాల్లోని రైతులు కన్నీరు పెడుతున్నారు.తెలంగాణ వార్తలు

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతున్నది. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తే పంటలను కొనేందుకు ప్రభుత్వానికి అసలు ఇష్టమే లేదన్నట్టుగా కనిపిస్తున్నది. అరకొరగా పంటలను కొంటున్నా.. 'తరలించేందుకు లారీలు లేవు.. నిల్వ చేసేందుకు గోదాములు లేవు.. హమాలీలు లేరు.. బస్తాలు లేవు' అంటూ సర్కార్ చేతగానిమాటలు చెబుతూ కాలహరణం చేస్తూ రైతన్నల వెన్ను విరుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో రైతన్నలు పంటలు పండించడం కంటే వాటిని అమ్ముకునేందుకే ఎక్కువ తిప్పలు పడుతున్నారు. ధాన్యం, మక్కజొన్నల కొనుగోళ్లను త్వరగా పూర్తిచేయాలని అన్నదాతలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## వచ్చే 48 గంటల్లో మోస్తరు వర్షాలు

### కొనసాగుతున్న విభిన్న వాతావరణం
### 18 నుంచి 47 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరే అవకాశం
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, మే 10 ( వార్త వేదిక సూర్య ):




రాష్ట్రంలో వారంరోజులుగా విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పగటిపూట ఎండలు మండిపోతుంటే సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి.. ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే 48గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది.

ఆదిలాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలతోపాటు హైదరాబాద్‌లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు వెల్లడించింది. ఈనెల 18 నుంచి 22 వరకు ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల వరకు చేరుకోవచ్చని హెచ్చరించింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు ఈనెల 15నాటికి అండమాన్ దీవులను తాకే అవకాశం ఉన్నా, అవి తెలుగు రాష్ట్రాలకు చేరుకోవడానికి ఇంకా సమయం పడుతుందని వివరించింది. ఈ ఏడాది రుతుపవనాలు జూన్ 1న కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉన్నదని అంచనా వేసినట్టు తెలిపింది.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరో ప్రాణం బలి




అల్వాల్, మే10 : క్యాసినో గేమ్‌కు బానిసై రూ.50 లక్షల అప్పుల పాలైన ఓ వ్యాపారి మనస్థాపంతో ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మచ్చబొల్లారం డివిజన్ సాన్విప్రైడ్ హోమ్స్‌లో నివాసం ఉంటున్న తేరాల శ్రీనివాస్ (54) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో పౌల్ట్రీఫారం వ్యాపారం చేస్తున్నారు. గత 4 నెలలుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోవడంతో చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై శనివారం రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం కుమారుడు సూర్యతేజ ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

# ఏ గ్రామానికి పోయినా రైతులకు కన్నీళ్లే మిగిలాయి : హరీష్ రావు



మెదక్/చేగుంట: కొనుగోలు కేంద్రాల్లో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నా.. రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు.కాంగ్రెస్ వాళ్లే కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చునని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. చేగుంట మండలం కర్ణాల్పల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో దారుణంగా ఫెయిల్ అయ్యింది. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందన్నారు.కర్ణాల్పల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభించి 25 రోజులైంది. ఇప్పటివరకు కేవలం రెండే లారీలు వచ్చాయి.పది రోజులకు ఒక లారీ వస్తే ఈ వడ్లన్నీ ఎప్పుడు కొనాలి.? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు వడ్లు తడిసి, మళ్లీ ఆరబెట్టినా కొనలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఏ గ్రామానికి పోయినా రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రేవంత్ రెడ్డి గారు.. ఇంతవరకు వడ్ల కొనుగోళ్లపై ఒక్క రోజైనా కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టారా? మీ మంత్రులతో ఒక్క మీటింగ్ అయినా చేశారా..?మీకు ఢిల్లీకి పోవడం, హైదరాబాద్ కు రావడం తప్ప వేరే పనే లేదా? ఢిల్లీకి వెళ్లి కప్పం కట్టడం తప్ప.. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతుల కష్టాలు ముఖ్యమంత్రికి, మంత్రులకు పట్టవా..? అని ప్రశ్నించారు.ఠశీబతీఱర ణవర్‌ఱఖ్‌ఱశీఅం

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు ఏ ఒక్క మంత్రి అయినా వడ్ల కొనుగోళ్లపై సమీక్ష చేశారా..?ఈ ప్రభుత్వానికి రైతులంటే లెక్క లేదు, పట్టింపు లేదు, చిన్నచూపు ఉన్నందు వల్లే ఈ దుస్థితి దాపురించింది. ఏసీ రూముల్లో కూర్చుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన ఒకసారి పోలీసులను పక్కనపెట్టి రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు తిరిగితే రైతుల కన్నీళ్లు, కష్టాలు ఏంటో అర్థమవుతాయి.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆ పార్టీ సర్పంచులే ఇవాళ వడ్లు కొనాలని కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారు. అంటే మీ ప్రభుత్వ పరిస్థితి ఎంత దయనీయంగా, దారుణంగా తయారైందో ఒకసారి అర్థం చేసుకోవాలి.

ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేయలేదు..

ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియాలో ట్వీట్లు చేస్తే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్న ముఖ్యమంత్రికి.. రైతుల బాధల గురించి ఇంటెలిజెన్స్, పోలీసులు నివేదికలు ఇవ్వడం లేదా..?మక్కలు, శనగలు, సన్ ఫ్లవర్ అమ్మిన రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేయలేదని హరీష్ రావు అన్నారు. జొన్నల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభమే కాలేదు. 35 రోజుల నుంచి సన్ ఫ్లవర్ కొనుగోళ్లు ఆగిపోయాయి. కుప్పల కింద ఆ పంటకు చెదలు పడుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదు.సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో జరిగిన అవినీతి వల్లే నేడు అది దివాలా తీసింది. ఆ సంస్థ ఛీూూ కావడంతో బ్యాంకులు అప్పులివ్వడం లేదు.దాంతో దొడ్డిదారిన కోఆపరేటివ్ బ్యాంకు నుంచి మార్క్ ఫెడ్ కు, అక్కడి నుంచి సివిల్ సప్లైస్ కు డబ్బులు మళ్లించారు. మీ అవినీతి, తప్పులకు రైతులను బలిచేస్తున్నారు. రేషన్ షాపుల్లో ఏళ్ల తరబడి నిల్వ ఉన్న సుమారు రూ. 500 కోట్ల విలువైన దొడ్డు బియ్యం పురుగులు పట్టి ముక్కిపోయాయి.

వాటిని అమ్మి రికవరీ చేయాలన్న కనీస సోయి, బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు.ముఖ్యంగా చేగుంట మండలంలోని 10 గ్రామాల్లో వడగండ్ల వాన వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వరుసగా మూడు యాసంగి సీజన్లలో రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే మేల్కొని లారీలు పంపించి, కాంటాలు పెట్టి వడ్లు కొనాలి. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులం అంతా కలెక్టరేట్లను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. హరీష్‌రావుతోపాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కేరళం సీఎం ఎంపికపై కొనసాగుతున్న సస్పెన్స్..



ఇటీవల ఐదు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల ఫలితాలపై ఒక స్పష్టత వచ్చింది. నాలుగు రాష్ట్రాలకు సీఎంల ఎంపిక పూర్తైంది. తమిళనాడు, పదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ సీఎంల ప్రమాణ స్వీకారం పూర్తికాగా.. అసోం సీఎంగా హిమంత ప్రమాణ స్వీకారం 12న జరగనుంది. ఇక మిగిలింది కేరళ. అక్కడ సీఎం ఎంపికపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. సీఎంగా ఎవరిని ఎంపిక చేయాలో కాంగ్రెస్ అధిష్టానం ఇంకా నిర్ణయించుకులేకపోతోంది.

కేరళంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్ కూటమి అధికారం దక్కించుకున్న సంగతి తెలిసిందే. అధికార ఎల్డీఎఫ్‌ను ఓడించి, అధికారం దక్కించుకుంది. 140 అసెంబ్లీ సీట్లున్న కేరళంలో యూడీఎఫ్ కూటమి 102 సీట్లు గెలుచుకుంది. అధికార ఎల్డీఎఫ్ కూటమికి 35 సీట్లు దక్కాయి. ఇక యూడీఎఫ్‌లో అత్యధిక సీట్లు దక్కింది కూడా కాంగ్రెస్ పార్టీకే. దీంతో కాంగ్రెస్ పార్టీకే సీఎం పదవి అందుతుంది. అయితే, సీఎంగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ప్రధానంగా కాంగ్రెస్ ఎంపీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు వినిపిస్తోంది. ఆయన సీఎం రేసులో ముందున్నారు. తన సీఎం పదవి కోసం ప్రయత్నిస్తున్నారు.

ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు. పైగా ఆయన రహస్యంగా రాహుల్‌ను కలిసి సీఎం పదవిపై చర్చించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక, ఇటీవల గెలిచిన ఎమ్మెల్యేల్లో 80 శాతం మంది వేణుగోపాల్ వైపే మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ఆయనతోపాటు వీడీ సతీషన్, రమేష్ చెన్నితల పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఈ ముగ్గురూ తాజాగా ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. సీఎం ఎంపికపై ఈ ముగ్గురితో ఖర్గే, రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనేతలు మూడు గంటలపాటు చర్చించినట్లు సమాచారం. అయినప్పటికీ ఏ నిర్ణయం తీసుకోలేదు. అయితే, సీఎం పదవి కోసం చేస్తున్న ప్రయత్నాల్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారు. ఎవరి లాబీయింగ్ వారు చేసుకోవడం వల్ల చివరకు పార్టీకి నష్టం జరుగుతుందని రాహుల్ అభిప్రాయపడ్డట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నేతలు అందరి మద్దతు కూడగట్టుకోవాలని, విభజన రాజకీయాలు మానుకోవాలని సూచించారు. వేణుగోపాల్, సతీష్, రమేష్.. ఈ ముగ్గురిలో ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు వేణుగోపాల్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు 45 ఎమ్మెల్యేలు మద్దతిస్తున్నారు. సీఎం పదవికి ఎంపిక చేయడం వల్ల పార్టీలో ఇబ్బందులు రాకూడదని అధిష్టానం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం ఎంపిక ప్రక్రియ ఆలస్యమవుతోంది. త్వరలోనే కాంగ్రెస్ అధిష్టానం దీనిపై ఒక నిర్ణయం తీసుకునే వీలుంది.



# సీఎం విజయ్ ఆస్తుల విలువ రూ.648 కోట్లు..

### అసెంబ్లీలో రెండో సంపన్న ఎమ్మెల్యే

చెన్నై: తమిళనాడు కొత్త సీఎం విజయ్ రూ.648 కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. రూ. 426.20 కోట్ల విలువైన చరాస్తులు, రూ. 222.65 కోట్ల విలువైన స్థిరాస్తులను ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో రెండో సంపన్న ఎమ్మెల్యేగా ఆయన నిలిచారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 184 కోట్ల ఆదాయాన్ని విజయ్ ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన వారిలో అన్నాడీఎంకే ఎమ్మెల్యే లీమారోజ్ మార్టిన్ అత్యంత సంపన్నురాలు. లాల్గుడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ఆమె రూ.5,863 కోట్ల విలువైన ఆస్తులను ప్రకటించారు.

కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 233 మంది అభ్యర్థుల అఫిడవిట్‌లను 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), ఎన్నికల పర్యవేక్షక సంస్థ అయిన 'తమిళనాడు ఎలక్షన్ వాచ్' విశ్లేషించాయి. దీని ప్రకారం, విజయం సాధించిన 233 మంది అభ్యర్థుల మొత్తం సంపద రూ.11,265 కోట్లు. అంటే ఒక్కో ఎమ్మెల్యే సగటు సంపద సుమారు రూ.48.35 కోట్లు. 2021లో ఒక్కో ఎమ్మెల్యే సగటు సంపద కేవలం రూ. 12.27 కోట్లు మాత్రమే. ఈ లెక్కన గత ఐదేళ్లలో తమిళనాడు ఎమ్మెల్యేల సగటు సంపద దాదాపు నాలుగు రెట్లు పెరిగినట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

మరోవైపు పార్టీల పరంగా పరిశీలిస్తే, ఎన్నికల్లో భారీ విజయం సాధించిన అధికార టీవీకేకు చెందిన 107 మంది అభ్యర్థుల సగటు ఆస్తులు రూ. 27.09 కోట్లు. డీఎంకే తరపున గెలిచిన 59 మంది అభ్యర్థుల సగటు ఆస్తులు రూ. 14.34 కోట్లు. అన్నాడీఎంకే తరపున విజయం సాధించిన 47 మంది అభ్యర్థుల సగటు ఆస్తులు రూ. 152.89 కోట్లు. కాంగ్రెస్ తరపున గెలిచిన ఐదుగురు అభ్యర్థుల సగటు ఆస్తులు రూ. 17.81 కోట్లు.

# మోదీజీ.. మా ఇండ్లు కూల్చకుండా ఆపండి!




సిటీబ్యూరో: కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరిట ఇండ్లను కూల్చి, తమను రోడ్డున పడేస్తున్నదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన ప్రధాని మోదీ సభలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులతో పాటు హైదర్‌షా కోట్, గంధంగూడ తదితర కాలనీల నుంచి వందమందికి పైగా మూసీ బాధితులు సభకు చేరుకొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు.

గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరిట పట్టా భూముల్లో అన్ని అనుమతులతో నిర్మించుకున్న తమ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. అభివృద్ధి పేరిట ఇండ్లను కూల్చడమేంటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ జోక్యం చేసుకుని తమ ఇండ్లను కూల్చకుండా, తమ భూములను లాక్కోకుండా ఆపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయాలి కానీ విధ్వంసం చేయొద్దని.. అందుకు కేంద్రం సహకరించొద్దని నినాదాలు చేశారు.

రాష్ట్రంలో బుల్డోజర్ పాలన సాగుతున్నదని, పేదల ఇండ్లను కూల్చి రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా బుల్డోజర్లతో పేదల ఇండ్లను కూల్చి, భూములను లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరిట నగరంలోని మూడు వేలకు పైగా భూములను లాక్కొనేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. అందులో కేంద్ర ప్రభుత్వం భాగం కావొద్దని కోరారు. మూసీ ప్రాజెక్టులో 75 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 25 శాతం కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని తెలుస్తున్నదని.. వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఇండ్లను కూల్చి రోడ్డున పడేయొద్దని కోరారు.



# హంతకులకు ఆస్తులు దక్కవు!

## వారసత్వమైనా, వీలునామా ద్వారా అయినా సరే ఇదే వర్తిస్తుంది

### బినామీ పేరిట ఆస్తుల కొనుగోలు చట్టవిరుద్ధం.. సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 10: ఆస్తి కోసం హత్యలకు పాల్పడినా, బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేసినా చట్టం ముందు అవి చెల్లవని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. కె.రఘునాథ్ అనే వ్యక్తిని హత్య చేసి, ఆ తర్వాత వీలునామా ద్వారా ఆస్తులు పొందాలని చూసిన డీఏ శ్రీనివాస్ అనే వ్యక్తి పిటిషన్‌ను తోసిపుచ్చింది. హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం.. ఒక వ్యక్తిని హత్య చేసిన, లేదా హత్యకు సహకరించిన వారికి సదరు మృతుడి ఆస్తిపై ఎలాంటి హక్కు ఉండదని తేల్చిచెప్పింది. ఇది వారసత్వంగా వచ్చే ఆస్తికే కాకుండా వీలునామా ద్వారా సంక్రమించే ఆస్తికి సైతం వర్తిస్తుందని స్పష్టం చేసింది. కర్ణాటక భూసంస్కరణల చట్టం నుంచి తప్పించుకోవడానికి బెంగళూరుకు చెందిన డీఏ శ్రీనివాస్ తన వద్ద పనిచేసే కె.రఘునాథ్ పేరిట వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. రఘునాథ్ 2019 మే 4న హత్యకు గురయ్యారు. డీఏ శ్రీనివాస్ దీనికి కారణమనే ఆరోపణలున్నాయి. కేసు కూడా నమోదైంది. అయితే రఘునాథ్ పేరిట ఉన్న సుమారు రూ.250 కోట్ల విలువైన ఆస్తులు తనవేనని, ఈ మేరకు 2018 ఏప్రిల్‌లో ఆ ఆస్తులు తనకు చెందేలా రఘునాథ్ వీలునామా రాశారని డీఏ శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. అది అవాస్తవమని, 2016లోనే ఆ ఆస్తులు తమకు చెందేలా రఘునాథ్ వీలునామా రాశారని రఘునాథ్ మంజుల కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రఘునాథ్ హత్యకు సంబంధించి సీబీఐ విచారణ జరుగుతోందని, డీఏ శ్రీనివాస్ అందులో నిందితుడిగా ఉన్నారని వివరించారు. విచారణ జరిపిన ట్రయల్ కోర్టు శ్రీనివాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కానీ శ్రీనివాస్ దీనిపై హైకోర్టులో అప్పీలు చేయగా ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

**ఆ ఆస్తులు ప్రభుత్వానికే..**

హైకోర్టు తీర్పుపై మంజుల సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. దీనిపై జస్టిస్ జేబీ పార్దీవాలా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఆస్తుల విషయంలో ఇరువర్గాల వాదనలను తోసిపుచ్చింది. చట్టాన్ని ఉల్లంఘించే ఉద్దేశంతో చేసిన ఈ భూముల కొనుగోళ్లు ముమ్మాటికీ బినామీ లావాదేవీలేనని ధర్మాసనం స్పష్టం చేసింది. వివాదాస్పదమైన ఈ ఆస్తులు చట్టవిరుద్ధమైన బినామీ లావాదేవీల ద్వారా పొందినవి కాబట్టి, ఇవి అటు నిందితుడైన శ్రీనివ్షాసకు కానీ, ఇటు రఘునాథ్ కుటుంబ సభ్యులకు కానీ దక్కవని పేర్కొంటూ తీర్పు ఇచ్చింది. బినామీ చట్టం సెక్షన్ 27 కింద ఈ ఆస్తులను వెంటనే జప్తు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎనిమిది వారాల్లోగా ఒక అడ్మిన్ృరేస్టటర్‌ను నియమించి, ఆస్తులను చట్టబద్ధంగా స్వాధీనం చేసుకోవాలని సూచించింది.

# ముందుంది మరింత ఎండ!

## ఈనెల 18-22 మధ్య 47 డిగ్రీలకు చేరే అవకాశం

హైదరాబాద్, మే 10 : రాష్ట్రంలో మంగళవారం నుంచి మళ్లీ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. ముఖ్యంగా ఈ నెల 18-22 తేదీల మధ్య ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తూర్పు తెలంగాణలో 47 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. మిగతా ప్రాంతాల్లో 46 డిగ్రీలకు చేరువగా ఉంటాయని, హైదరాబాద్‌లో సైతం 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత పెరుగుతుందని, ఇది కనీసం పది రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. కాగా, రెండు మూడు రోజులుగా వాతావరణం కొద్దిగా చల్లబడడంతో ఎండల తీవ్రత తగ్గింది. ఆదివారం మళ్లీ స్వల్పంగా పెరిగింది. నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రం 40.2 డిగ్రీల్లోపే రికార్డు అయ్యాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు రోజుల తర్వాత నుంచి క్రమేపీ పెరుగుతాయని, రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా, మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వానతో అన్నదాతలకు నష్టం వాటిల్లింది.

# బాబు ఇంట మోదీ

## లోకేశ్‌తో కలిసి రాజకీయ చర్చలు.. హైదరాబాద్‌లో

హైదరాబాద్, మే 10 (వార్త వేధిక సూర్య): ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ, ఏపీ రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాద్ వచ్చిన ప్రధాని.. సాయంత్రం 5.15 గంటలకు జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లారు. దాదాపు గంటా పది నిమిషాలకు పైగా అక్కడే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఉభయులూ చర్చించారు. ఏపీలో ఎన్‌డీఏ భాగస్వాముల మధ్య ఉన్న సాన్నిహిత్యం.. తెలంగాణలో కూడా ఎలా ప్రతిబింబింపజేయాలో మాట్లాడుకున్నారు. 'పొత్తుల అంశం వరకు వెళ్లకున్నా.. తెలంగాణలో పెద్ద సంఖ్యలో ఉన్న టీడీపీ అభిమానులను ఏ విధంగా బీజేపీ వైపు మళ్లించాలి.. త్వరలో హైదరాబాద్ పరిధిలో రాబోయే మూడు కార్పొరేషన్ల ఎన్నికలు.. ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి' అన్నదానిపై చర్చ జరిగి ఉంటుందని బీజేపీ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలూ ఇద్దరి మధ్య చర్చకొచ్చాయి. ఇరాన్ యుద్ధ పరిణామాలపైనా మాట్లాడుకున్నారు.

**తెలుగు వంటకాలతో..ప్రధానికి తేనీటి విందు**

అంతకుముందు.. తమ నివాసానికి వచ్చిన ప్రధానికి సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఇంట్లోకి వెళ్లగానే పూజామందిరంలోని సీతారాములకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లను మోదీ ఆప్యాయంగా పలుకరించారు. దేవాంశ్ భుజాలపై చేయి వేసి, మాట్లాడుతూ ముందుకు కదిలారు. తెలుగు వంటకాలతో నారా కుటుంబం ఇచ్చిన తేనీటి విందును స్వీకరించారు. అనంతరం వెంకటగిరి చేనేత కళాకారులు జామ్దానీ నేతతో తయారుచేసిన శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. తర్వాత చంద్రబాబు, మోదీ ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు.



**సరదా సంభాషణలు.. నవ్వుల సందడి**

మోదీ, చంద్రబాబు రాజకీయాల్లో ఇద్దరూ ఉద్దండులే. నిత్యం అభివృద్ధి-సంక్షేమం, దేశం, రాష్ట్రం గురించే నిత్యం వీరి ఆలోచనలు సాగుతుంటాయి. ఈ క్రమంలో ఇద్దరూ గంభీరంగా ఉంటుంటారు. అలాంటి వీరిద్దరి మధ్య చాలా సరదాగా సంభాషణ జరిగింది. సమావేశం ఆసాంతం నవ్వులు విరబూశాయి. లోకేశ్ యువగళం కాఫీ టేబుల్ బుక్‌ను మోదీ ఆవిష్కరించినప్పటి ఫొటోను వాల్ ఫ్రేమ్‌గా చేయించి ఇంట్లో పెట్టారు. ఆ ఫొటోను చూసిన మోదీ.. అప్పటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు. నివాసంలోని పూజా మందిరంలో ఉన్న సీతారాముల విగ్రహాలు దశాబ్దాల నాటివని, ఆ పంచలోహ విగ్రహాలను ఎన్టీఆర్ తమకు ఇచ్చారని చంద్రబాబు వివరించారు.

**లోకేశ్.. ఇక బరువు తగ్గకు!**

లోకేశ్ ఫిట్‌నెస్ పై ఆసక్తికర చర్చ జరిగింది. లోకేశ్ స్లిమ్‌గా అవ్వడానికి మీరే కారణమని, తొలిసారి మిమ్మల్ని కలిసినప్పటి నుంచే ఫిట్‌నెస్, డైట్‌పై శ్రద్ధ పెట్టారని చంద్రబాబు ప్రధానితో అన్నారు. స్పందించిన మోదీ.. ఇక బరువు తగ్గొద్దని లోకేశ్‌కు సలహా ఇచ్చారు. మరింత ఫిట్‌గా మారతానని బదులిచ్చిన లోకేశ్.. ఫిట్‌నెస్ విషయంలో మీరే స్ఫూర్తి అని ప్రధానికి చెప్పారు. దేశం కోసం క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నారని, 75ఏళ్ల వయసులో మీరు పాటించే ఆరోగ్య సూత్రాలు, శారీరక దృఢత్వం తనకు స్ఫూర్తి అని తెలిపారు. 25 ఏళ్ల వయస్సున్న ముగ్గురు యువకులు ప్రధానిలో ఉన్నట్లుగా చురుగ్గా పనిచేస్తారని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఇద్దరూ తనకు మెంటార్లేనని లోకేశ్ అన్నారు. రాజకీయాల్లో, అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో తనకు మార్గదర్శకులని, ఇద్దరినీ గురువులుగా అనుసరిస్తానని చెప్పారు. భావితరాల కోసం నిస్వార్థంగా పనిచేసే వారిద్దరి వేగాన్ని అందుకోవాలనే తన కల సాకారం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కాగా.. మోదీని ఎప్పుడు కలిసినా మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించడాన్ని లోకేశ్ ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఆదివారం కూడా మంగళగిరి చేనేత శాలువాతో ప్రధానిని సత్కరించారు.

**మధుర జ్ఞాపకం: బాబు**

మోదీ తమ నివాసానికి రావడంపై చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మా కుటుంబం ఎప్పటికీ మరచిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రమిది. ఈ రోజు మా నివాసంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆతిథ్యం ఇవ్వడం మాకు లభించిన గొప్ప గౌరవం, సంతోషం. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని మాతో గడిపిన ఈ సందర్భం మా అందరికీ ఎంతో ప్రత్యేకం. మా ఆహ్వానాన్ని మన్నించి మా ఇంటికి విచ్చేసినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో ఆయన అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు నా కృతజ్ఞతలు' అని తెలిపారు.

**ప్రధాని మెచ్చిన యువ మంత్రి**

దేశంలో 28 రాష్ట్రాలున్నాయి. ఏ రాష్ట్ర మంత్రికీ దక్కని అరుదైన అవకాశం లోకేశ్‌కు దక్కుతోంది. ప్రధాని మోదీతో తరచూ భేటీ అవుతున్నారు, వివిధ సందర్భాల్లో వేదిక పంచుకునే అవకాశం దక్కిన ఏకైక మంత్రి కూడా ఆయనే. ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీ నేతగా కాకుండా కుటుంబసభ్యుడిలా ఆదరించే మోదీ ఆత్మీయతకు లోకేశ్ అభిమానిగా మారారు. 2024 ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసినప్పుడు ప్రధాని ఏపీ లో పాల్గొన్న సభలు విజయవంతం కావడంలో లోకేశ్ ప్రణాళికలు ఉన్నాయని తెలుసుకున్న మోదీ అప్పుడే ఆయన్ను అభినందించారు.

**నమో-నారా బంధం.. తరగని అనుబంధం!**

టీడీపీ-బీజేపీలకు రాజకీయంగా మైత్రీబంధం ఉన్నప్పటికీ... ప్రధాని మోదీతో నారా ఫ్యామిలీకి కుటుంబపరంగానూ అనుబంధం ఏర్పడింది. మోదీ-చంద్రబాబు మధ్య రాజకీయంగా సాన్నిహిత్యం.. లోకేశ్ కారణంగా కుటుంబ బంధంగా మారిందనే చెప్పాలి. గతంలో ఆయన్ను కుటుంబంతో ఢిల్లీలోని తన ఇంటికి మోదీ ఆహ్వానించారు. రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభానికి వచ్చినప్పుడు.. 'నీకెన్నిసార్లు చెప్పాలి.. నన్ను కలవడానికి రావా' అని వేదికపైనే యువనేతతో గట్టిగా అన్నారు. ఈ అరుదైన ఆహ్వానంతో లోకేశ్.. త్వరలోనే ఢిల్లీ వస్తానని ప్రధానికి చెప్పారు. ఆ ప్రకారమే భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌తో కలిసి వెళ్లారు. వారికి 2గంటల పాటు ప్రధాని సమయం కేటాయించారు. కుటుంబ యోగక్షేమాలు, చదువు సహా అన్ని వివరాలు తెలుసుకుని దేవాంశ్‌ను ఒళ్లో కూర్చోపెట్టుకుని మాట్లాడారు. అప్పుడే తన పాదయాత్ర విశేషాలతో కూడిన 'యువగళం' కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధానితో లోకేశ్ ఆవిష్కరింపజేసి.. తొలి ప్రతిని అందజేశారు.

**మరచిపోలేని తీపి జ్ఞాపకం: భువనేశ్వరి**

ప్రధాని మోదీ మా ఇంటికి అతిథిగా రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందని సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'మోదీకి నారా కుటుంబంలోని మూడు తరాల వాళ్లు ఆత్మీయస్వాగతం పలికి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. మా తండ్రి తారక రాముడు ఇచ్చిన శ్రీరామచంద్రమూర్తి విగ్రహాలకు, అయోధ్య రాముడిని ప్రతిష్టించిన మోదీ చేతుల మీదుగా పూజలు చేశాం. ప్రజలకు, దేశానికి మంచి జరగాలని ప్రార్థించాం. ఆప్యాయత, ఆతిథ్యం, ఆధ్యాత్మికత కలబోతగా సాగిన ప్రధాని పర్యటన నారా కుటుంబంలోని మూడు తరాలవారికి మరచిపోలేని జ్ఞాపకాలను అందించింది' అని ఆమె పేర్కొన్నారు.

# కొత్త-పాతల కలబోత!

## సీఎం విజయ్ మంత్రివర్గంలో మహిళ సహా 9 మందికి చాన్స్

### సామాజిక వర్గాల కూర్పులోనూ ఆచితూచి అడుగేసిన టీవీకే చీఫ్



చెన్నై, మే 10 : తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తొమ్మిది మంత్రులతో తన క్యాబినెట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అయితే, మంత్రుల ఎంపికలో కొత్త వారితోపాటు అనుభవం ఉన్నవారికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. తమిళ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న సెంగోట్టయ్యన్ వంటి వారితోపాటు యువ నేతలకు కూడా తన మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. అదేసమయంలో సామాజిక వర్గాల కూర్పునకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఇక, తాజాగా మంత్రి పదవులు దక్కించుకున్న వారంతా టీవీకే పార్టీకి చెందిన వారే కావడం గమనార్హం.

ప్రభు: కారైకుడి నియోజకవర్గంలో పోటీచేసి విజయం సాధించిన ప్రభు.. దంత వైద్యుడిగా పేరు తెచ్చుకున్నారు. సమాజ సేవలో పాల్గొనడం ద్వారా సోషల్ మీడియాలో ప్రజాదరణను చూరగొన్నారు. విజయ్ మంత్రి వర్గంలో సీటు సొంతం చేసుకున్నారు.

రాజ్‌మోహన్: మంచి వక్తగా పేరుగడించిన రాజ్‌మోహన్ బీటెక్ చదివారు. ఎగ్మూర్ నియోజకవర్గం నుంచి టీవీకే తరఫున గెలుపొందారు. యూట్యూబ్ చానల్ ద్వారా పార్టీ ప్రచారానికి తన వంతు ప్రచార సేవలందించారు. డీఎంకే కంచుకోటగా ఉన్న ఎగ్మూర్ స్థానం నుంచి పోటీచేసి విజయం దక్కించుకుని మంత్రి అయ్యారు.

బుస్సీ ఎన్. ఆనంద్: పుదుచ్చేరికి చెందిన ఆనంద్ రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్‌తోనే ప్రారంభమైంది. విజయ్ అభిమానుల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. 2006 శాసనసభ ఎన్నికల్లో పుదచ్చేరి మున్నేట్ర కాంగ్రెస్ తరఫున 'బుస్సీ' నియోజకవర్గంలో పోటీచేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఆయన పేరు బుస్సీ ఆనంద్‌గా మారిపోయింది. విజయ్ రాజకీయ ప్రస్థానంలో ఆయనకు కుడిభుజంగా వ్యవహరించారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆనంద్ తాజా ఎన్నికల్లో టి.నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు.

అరుణ్‌రాజ్: సేలం జిల్లాకు చెందిన అరుణ్‌రాజ్ వైద్యుడిగా పనిచేస్తున్నారు. మద్రాసు వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్ డిగ్రీ పొందిన ఆయన.. ప్రభుత్వ వైద్యుడిగా పనిచేశారు. సివిల్ సర్వీస్ పరీక్షలో విజయం సాధించి ఆదాయపు పన్ను శాఖ అధికారిగా పనిచేశారు. ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి టీవీకేలో చేరారు. నామక్కల్ జిల్లా తిరుచెంగోడు నియోజకవర్గంలో విజయం సాధించిన అరుణ్‌రాజ్‌కు విజయ్ మంత్రిగా అవకాశం ఇచ్చారు.

ఆదవ్ అర్జున: లాటరీల అధినేత మార్టిన్ అల్లుడైన ఆదవ్ అర్జున గతంలో వీసీకే పార్టీలో ఉన్నారు. ఎన్నికలకు కొన్నాళ్ల ముందు టీవీకేలో చేరి విజయ్ అభిమానం పొందారు. ఆ పార్టీలో కీలకపాత్రను పోషించారు. స్థానిక విల్లివాక్కం నియోజకవర్గం నుంచి గెలుపు గుర్రం ఎక్కి.. విజయ్ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.

సెంగోట్టయన్: అన్నాడీఎంకే మాజీ మంత్రి సెంగోట్టయన్. ప్రస్తుతం 10వసారి ఆయన శాసనసభకు ఎన్నికయ్యారు. ఎంజీఆర్ కాలం నుంచి రాజకీయాల్లో ఉన్న సెంగోట్టయ్యన్.. జయలలిత, పళనిస్వామి హయాంలో మంత్రిగా పనిచేశారు. అటవీ, రవాణా, వ్యవసాయం, విద్యాశాఖలను చూశారు. ఎన్నికలకు ముందు ఎడప్పాడిపై కినుక వహించి అన్నాడీఎంకే నుంచి వైదొలగి టీవీకేలో చేరారు.

వెంకటరమణన్: చెన్నై నగరానికి చెందిన వెంకటరమణన్.. మైలాపూర్ నియోజకవర్గంలో పోటీ చేసి గెలిచారు. గత కొన్నేళ్లుగా ఆయన విజయ్ ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షిస్తున్నారు. టీవీకే పార్టీ కోశాధికారిగా వ్యవహరిస్తున్నారు. బ్రాహ్మణ వర్గానికి చెందిన ఆయన... ఆడిటర్‌గా మంచి గుర్తింపు పొందారు.

నిర్మల్ కుమార్: బీఈ, ఎల్ఎల్‌బీ, ఎంఏ చదివిన నిర్మల్‌కుమార్.. తిరుప్పరంకుంద్రం నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. ప్రారంభంలో బీజేపీలో ఉన్న ఆయన.. అక్కడి నుంచి అన్నాడీఎంకే పార్టీకి మారారు. ఆ పార్టీ ఐటీ వింగ్ నిర్వహణ బాధ్యత చూశారు. అనంతరం అన్నాడీఎంకేతో విబేధాలు రావడంతో విజయ్ పార్టీలో చేరారు. విజయ్ పార్టీలోని ప్రముఖ నేతల్లో ఒకరిగా మారారు. తాజాగా విజయ్ మంత్రివర్గంలో చోటు సంపాయించుకున్నారు.

# ఓబీసీ గణన చేసేదాకా పోరాటం ఆగదు

## తేల్చి చెప్పిన ప్రభుత్వ సలహాదారు వీహెచ్

రాంనగర్‌జ/హైదరాబాద్, మే 10 : జనగణనలో ఓబీసీ గణన చేసేదాకా తమ పోరాటం ఆగదని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు చెప్పారు. జనగణనలో బీసీల లెక్కలు తేల్చాలని కోరుతూ ఆయన బాగ్‌అంబర్‌పేటలోని తన నివాసం వద్ద 2రోజుల పాటు నిరాహార దీక్ష నిర్వహించారు. ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు వీహెచ్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ పరేడ్‌గ్రౌండ్ బహిరంగ సభలో ప్రధాని మోదీ బీసీల డిమాండ్లపై మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.

**కులగణన చేపట్టకపోతే ప్రధాని నివాసాన్ని ముట్టడిస్తాం**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టకపోతే భవిష్యత్తులో ప్రధాని మోదీ నివాసాన్ని ముట్టడిస్తామని అఖిలపక్ష నేతలు, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. మోదీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గన్ పార్క్ వద్ద నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ.. ఢిల్లీ వేదికగా కులగణన చేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని ఆ అంశాన్ని విస్మరించడం బీసీ సమాజాన్ని తలదించుకునేలా చేయడమేనని విమర్శించారు. తాము సంధించిన పది ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేంద్రం మౌనం వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఆరంభం మాత్రమేనని.. కేంద్రం వైఖరి మార్చుకోకపోతే ప్రధాని పర్యటనలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం మాట్లాడుతూ.. బీసీలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివ్షాసగౌడ్, సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, అబ్బాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ తీగల చోరీ



**మోత్కూరు, మే 10 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో గల పలువురు రైతుల విద్యుత్ మోటార్ల సర్వీస్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు. దొంగిలించి కాల్చి , తీసుకుపోయారని ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత ప్రిన్సిపల్ కమీషనర్ తీపిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు చెందిన రెండు విద్యుత్ మోటార్లకు సంబంధించిన సుమారు 50 మీటర్ల సర్వీస్ వైరు కట్ చేసుకొని అక్కడే తగలబెట్టుకొని,దొంగిలించారని చెప్పారు.అదే పరిసరాల్లోని రైతు అన్నెపు యాదగిరికి చెందిన రెండు వ్యవసాయ మోటార్లకు చెందిన 30 మీటర్ల సర్వీస్ వైర్,మరో రైతు రంగారెడ్డి విద్యుత్ విద్యుత్ మోటార్ కు చెందిన 20 మీటర్ల సర్వీస్ వైరు కట్ చేసుకొని అక్కడే తగలబెట్టి తీసుకుపోయారని ఆయా రైతులు తెలిపారు. తాము ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలోనూ ఈ ప్రాంతంలో ముగ్గురు,నలుగురు రైతుల వ్యవసాయ మోటార్ల సర్వీసులను వైరును దొంగలించారని వివరించారు. తమ లాగా మోసపోకుండా ఆయా రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కాల్చిన సర్వీస్ వైర్ ను రాగి తీగను పాత ఇనుప సామాన్లు కొనే వారికి అమ్ముకొని ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులు నిఘా పెట్టి, చర్యలు తీసుకోవాలని వారు కోరారు


# దాసర్లపల్లిలో కల్తీ పాల కలకలం

- హైడ్రోజన్ పెరాక్సైడ్‌తో పాల కల్తీ
- కందుకూరులోని దాసర్ల పల్లి గ్రామంలో బట్టబయలు

**మహేశ్వరం మే 10 వార్త వేదిక సూర్య**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న పాల కల్తీ ముఠాపై కందుకూర్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించి భారీగా కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు. కందుకూర్ మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో ఉన్న యాదవ డైరీ మిల్క్ భూత్‌లో పాలను కల్తీ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. సోదాల్లో మారమోని శ్రీశైలం అనే వ్యక్తి వద్ద హైడ్రోజన్ పెరాక్సైడ్ కెమికల్ బాటిల్‌ను గుర్తించారు. విచారణలో, పాలు త్వరగా చెడిపోకుండా ఉండేందుకు హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను పాలలో కలుపుతున్నట్లు అతడు ఒప్పుకున్నాడు. అక్కడే నిల్వ ఉంచిన సుమారు 80 లీటర్ల పాలను పరిశీలించగా, వాటిలో కూడా కెమికల్ కలిపినట్లు వెల్లడైంది. రాత్రివేళ రైతుల వద్ద పాలను కొనుగోలు చేసి, విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవాలనే ఉద్దేశంతో ఫ్రిజ్‌లో నిల్వ చేయకుండా హైడ్రోజన్ పెరాక్సైడ్ కలిపి మరుసటి రోజు హైదరాబాద్‌కు తరలించి హోటళ్లకు విక్రయిస్తున్నట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నెలకు రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు విద్యుత్ బిల్లు వస్తుండటంతో తక్కువ ఖర్చుతో ఎక్కువకాలం పాలు నిల్వ ఉండేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

ఈ ఘటనలో మూడు పాల క్యాన్‌లలో ఉన్న 80 లీటర్ల కల్తీ పాలు, 300 మిల్లీలీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్ డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కందుకూర్ ఇన్‌స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నిషేధిత పదార్థాలతో ఆహార పదార్థాలను కల్తీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.





# వేదన్య పాఠశాల ప్రారంభోత్సవం





**సంగారెడ్డి, మే 10, వార్త వేదిక సూర్య :**
విద్యార్థుల సమగ్ర విద్య అభివృద్ధికి అనుకూలంగా డిజిటల్ తరగతి గదులు, విశాలమైన పాఠశాల తరగతులు, విశాలమైన క్రీడా ప్రాంగణం , బాక్స్ క్రికెట్ సదుపాయం విద్యార్థులకు ఉన్నాయని వేదన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని గణేష్ నగర్, కృష్ణ దేవాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వేదన్య పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేణు భగవాన్, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ నర్సరీ నుండి ఏడో తరగతి వరకు విద్యా బోధనలతో పాటు మానసిక ఉల్లాసం కొరకు క్రీడలు, స్నేహపూర్వక అధ్యాపక బృందం అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ మనోహర్ గౌడ్, సంజయ్ హాట్కర్, వివేక్ కుమార్ సేవలందిస్తున్నారు. కో డైరక్టర్ సంజయ్ సోనాలి, ప్రేమ్ కుమార్, రవి తేజ

తల్లిదండ్రులు, విద్యార్థులు అధ్యాప బృందం పాల్గొన్నారు.

# 2005/06 ఎస్ ఎస్ సి. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మోత్కూరు, మే 10( వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005బి06.పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక సుమంజలి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత చిన్ననాటి మిత్రులు కోలుకోవడం ఆనందంగా ఉందన్నారు.అప్పటి తాము చేసిన అల్లరి, చిల్లర పనులు చదువు, క్రీడలను నెమరువేసుకున్నారు 20 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒకే వేదికపై అప్పటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలుసుకోవడం శుభ పరిణామన్నారు. ప్రస్తుతం ఒక్కొక్కరూ ఏమేం పనులు చేసుకుంటున్నారు అని ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకుంటూ ఒక దశలో బావోద్వానికి గురయ్యారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాలతో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు బద్దం యాదిరెడ్డి, మన్నే అంజయ్య, జే సత్తయ్య , సత్యనారాయణ నయీమ్, కనకయ్య, బిక్షం, అగ్గి రాములు, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాంప్రసాద్ ,భాస్కర్ వీరాచారి, హక్కులు, వారాల యాదగిరి, సాదిక్, పూర్వ విద్యార్థులు ఎడ్ల యాకు, బుంగపట్ల మహేష్, బుర్ర మధు, లెంకల మహేందర్, అంబాల మల్లేష్, బోడ ప్రవీణ్, గుమ్మడిల్లి పరశు రాములు, కూరెళ్ళ రాజశేఖర్, రాజు, మాధవి, స్వర్ణలత, కవిత, రజిని, భార్గవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం

- జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)
- ఎవరి కులం ఎంతో వారి వాటా అంతా
- డాక్టర్ విశారదన్ మహారాజ్





**మహేశ్వరం మే 10 వార్త వేదిక సూర్య**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు కేంద్రంగా ఆదివారం జేఏసీ నాయకులు అమరేందర్ అధ్యక్షతన జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర నాయకులు తులసి గారి రవీందర్ గారు హాజరై మాట్లాడుతూ ఈనెల 28 నాడు షాద్ నగర్ లో రంగారెడ్డి జిల్లా స్థాయి ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో ఎవరి కులం ఎంతో వారి వాటా అంతా అనే నినాదంతో జేఏసీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ గౌరవ శ్రీ డాక్టర్ విశారదన్ మహరాజ్ గారు రానున్నారు కావున జిల్లాలోని బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు మరియు ధర్మసమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామ్య వాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని మాట్లాడటం జరిగింది ఈ సమావేశంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ యాదవ్ జేఏసీ కోఆర్డినేటర్ గంట్లవెల్లి రాకేష్, జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని శేఖర్ జేఏసీ నాయకులు, మచ్చోళ్ళ దాస్, ఆంజనేయులు, అనోక్, రమేష్, భాస్కర్, చక్రపాణి, జాషువా,చెన్నయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్రాహ్మణపల్లి సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్



**గుండాల,మే 10 (వార్తవేదిక సూర్య) :** బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ముత్యం సోమయ్య – చంద్రకళ, అంజమ్మ మనుమరాలు పుష్పలత – శివలింగం వివాహ వేడుక ఆత్మకూరు పీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్, వట్టిపల్లి రాజయ్య, మేడ రామచంద్రు, ఆలకుంట్ల లక్ష్మయ్య, వీరాస్వామి, ముత్యం శ్రీను, రాములు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య సాంప్రదాయబద్ధంగా జరిగిన సందర్భంగా నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ భాజపా పార్టీలు చీకటి ఒప్పందాలు



**మోత్కూరు, మే 10 (వార్త వేదిక సూర్య ):** సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో ఆదివారం భాజపా నిర్వహించిన బహిరంగ సభలో భాజపా,కాంగ్రెస్ చీకటి ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విధంగానే రేవంత్ రెడ్డి అసలు రంగు బయటపడిందని మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో భాజపా కాంగ్రెస్ పార్టీలకు బారాస అధినేత కేసిఆర్ ను ఓడించడానికి కలిసి పని చేస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ బిజెపి మధ్యన ఏలాంటి ఒప్పందాలు లేకపోతే ప్రధాన మంత్రి హోదాలో ఉండి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిని తమతో కలిసి రావాలని ఏలా మాట్లాడుతున్నారో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పదవుల కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీ, డబ్బులతో పదవులు కొనుకున్న రేవంత్ రెడ్డి వీరిద్దరూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకే పని చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆ రెండు పార్టీలు చేస్తున్న కుట్రలను తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్,బాజపా పార్టీలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# ఓటర్ జాబితా సవరణ కేంద్రాలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, మే 10(వార్త వేదిక సూర్య) :** బౌద్ధనగర్ డివిజన్ అశోక్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద మరియు కుమ్మరి లేన్ కౌసర్ లోని వివిధ వార్డులో చేసిన ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ( ఎస్ఐఆర్) సహాయత కేంద్రాలను అదివారం మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, జాల సాయి,పాక సాయి,కలిం, మస్తాన్ బాబా, సుంకు రామచందర్, గీత, రేణుక, సుమలత, నందిత తదితరులు పాల్గొన్నారు




# రైతులు పంటల అవశేషాలను కాల్చవద్దు

- అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలి
- గుండాల మండల ఎస్సై ఎం. శోభన్ బాబు సూచనలు.



**గుండాల వార్తవేదిక సూర్య మే 10** :ఆదివారం గుండాల మండలంలో రైతులు పంటల అవశేషాలను కాల్చకుండా జాగ్రత్తలు పాటించాలని మండల ఎస్సై ఎం. శోభన్ బాబు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పంట కోతల అనంతరం మిగిలిపోయిన అవశేషాలను కాల్చడం వల్ల మంటలు సమీప పొలాలకు వ్యాపించి పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఇలాంటి ఘటనల వల్ల పంటల నష్టం మాత్రమే కాకుండా విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువుల ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితిపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

అలాగే పంట అవశేషాలను కాల్చినప్పుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని చెప్పారు. దీనివల్ల ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందన్నారు.రైతులు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని ఎస్సై శోభన్ బాబు సూచించారు.

# ఉపాధి కూలీలకు బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి


▸▸ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి

**మోత్కూరు, మే 10 (వార్త వేదిక సూర్య):** ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ వ.కా.స.మండల నాయకులు పిట్టల చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యూపీఎ ప్రభుత్వంలో వామపక్షాల కృషితో ఏర్పడిన ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం 12 ఏళ్లుగా ఎన్నో కుట్రలు చేసిందని విమర్శించారు. చట్టాన్ని పూర్తిగా రద్దుచేస్తే ప్రజలు తిరుగబడుతారని గ్రహించి బడ్జెట్ లో నిధులను తగ్గిస్తూ ఈ పథకాన్ని బలహీన పరిచిందన్నారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పేరు మార్చి జీ రాంజీ పేరుతో పథకంగా ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టానికి పాత పేరునే కొనసాగిస్తూ బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులు విడుదల చేసి,ఎండా కాలంలో పని కూలీలకు కనీస వసతులు కల్పించాలన్నారు. ఈ ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 గౌరవ వేతనం ఇస్తూ, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12 వేలు, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని డిమాడ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, మత్స్య కార్మిక సంఘం నాయకులు వెండి యాదగిరి, చేనేత కార్మిక సంఘం నాయకులు చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు పాటిమట్లకు ఎమ్మెల్యే రాక



**మోత్కూరు, మే 10 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజలతో ఈ నెల 11న మధ్యాహ్నం 1;30 గంటలకు జరిగే ముఖాముఖి కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పాల్గొంటారని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:30 గంటలకు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని విశ్రాంతి భవనం లో మండల కాంగ్రెస్ సర్పంచులతో జరిగే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు వ్యవసాయ మార్కెట్ కమిటీ, పిఎసిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు ఎన్.ఎస్ యు.ఐ. యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సికింద్రాబాద్‌కు బయలు దేరిన బాజపా నాయకులు



**మోత్కూరు, మే 10 (వార్త వేదిక సూర్య ):** రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో భాజపా రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న బహిరంగసభకు కార్యక్రమానికి మోత్కూరు పట్టణ బిజెపి నాయకులు ,కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ భాజపా అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా,ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, ఎడ్ల రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి జినుకర దశరథ, స్థానిక నాయకులు అన్నెపు సత్యనారాయణ, సజ్జనం మనోహర్, తీగల శ్రీధర్ గౌడ్, దేశబోయిన రమణ, గొడుగు చంద్రమౌళి,వంగాల శ్రీనివాస్, పురుగుల కృష్ణ,బద్దం మహేందర్ రెడ్డి, నల్ల మాసిరెడ్డి దండబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ గౌడ్



**మోత్కూరు, మే 10 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్‌బిజ్యోతి దంపతుల ఏకైక కుమార్తె మాలిక వివాహం దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామానికి చెందిన విజయ్ కుమార్ యాదవ్ తో వివాహం ఆదివారం స్థానిక మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ నూతన దంపతులను బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి.ఆర్.ఎస్.ఎస్ పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి,నాయకులు సురేష్ తదితరులు ఉన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**